

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 336 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 07, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

కాలచక్రం.. కక్ష పడుతుంది!



- తస్మాత్ జాగ్రత్త వెంటాడి వెంటాడి వేధిస్తుంది
- అగ్రరాజ్యాల అహంకారాన్ని అస్తమింప చేస్తుంది
- అధికారంతో విర్రవీగితే అదోగతి పాలవ్వక తప్పదు
- రాజకీయ అధికార పదవనే అహంకారం మనిషిని పతనం చేస్తుంది
- రాజకీయ నాయకులారా సామాన్య జీవితాలకు అలవాటు పడండి
- రాజకీయంలో రాజభోగాలు అనుభవించడానికి పదవులు ఎప్పుడు శాశ్వతం కాదు
- అగ్రరాజ్య అధినేత ట్రంప్ ను ఒక్కసారిగా కూల్చేయబోతున్న ప్రజాస్వామ్యవాదులు
- దేశ ప్రధాని మోడీ పరిస్థితి ఇంచుమించు అదే తీరు
- అహంకారంతో విర్రవీగితే అదిరిపోయే గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది
- అగ్ర రాజ్యాలు సామాన్య దేశాల కన్నా పలుచనైపోతున్నాయి
- అగ్రరాజ్యాల నాయకుల తీరు ఆయా దేశాలను పతనం చేస్తున్నాయి



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





అధికారం శాశ్వతమని భావించి అహంకారంతో విర్రవీగితే కాలచక్రం కక్ష కడుతుంది.. ప్రజల ఆకాంక్షలను విస్మరించిన పాలకులకు ప్రజాస్వామ్యమే గట్టి సమాధానం చెబుతుంది. అగ్రరాజ్యాల అధినేతలైనా ప్రజల ఆగ్రహం ముందు నిలబడలేరని చరిత్ర చెబుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, భారత ప్రధాని మోదీ పాలనా విధానాలపై డాక్టర్ బరిగెల శివ విమర్శలు గుప్పించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి యుద్ధాలు, ఆధిపత్య రాజకీయాలకు ప్రాధాన్యమివ్వడం సరికాదని పేర్కొన్నారు.. రైతులు, యువత, సామాన్యుల సమస్యలకు పాలకులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు పౌరులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని నిర్బంధాలకు పాల్పడితే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. రాజకీయ పదవులు తాత్కాలికమని, ప్రజలే చరిత్రను నిర్మిస్తారని స్పష్టం చేశారు. పాలకుల అహంకారానికి కాలమే తగిన గుణపాఠం చెబుతుందని డాక్టర్ బరిగెల శివ తన వ్యాసంలో పేర్కొన్నారు.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

కొడంగల్ అభివృద్ధికి రూ.9,053 కోట్లతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రణాళిక

- నవంబర్ 7 నుంచి 9 వరకు ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటన
- 13 కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పో ప్రారంభం
- విద్య, వైద్యం, పరిశ్రమలు, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం
- పర్యటన ముగింపులో హకీంపేటలో భారీ రైతు బహిరంగ సభ



4



దీపావళి కానుకలతోనూ వాహన కాలుష్యం పెరుగుతోంది: సుప్రీంకోర్టు

7

- ఢిల్లీ వాయు కాలుష్యంపై విచారణలో సీజేఐ కీలక వ్యాఖ్యలు
- కానుకల పంపిణీతో వాహనాల రాకపోకలు పెరుగుతున్నాయని అభిప్రాయం
- దీపావళి కానుకలను సామాజిక హోదాకు చిహ్నంగా మార్చేశారన్న జస్టిస్ సూర్యకాంత్
- ఢిల్లీలో 389గా నమోదైన సగటు ఏక్యూఐ.. పలు ప్రాంతాల్లో 400 దాటిన సూచీ
- కాలుష్య నియంత్రణకు గ్రాప్ రెండో దశ చర్యలు అమలు చేస్తున్న కేంద్రం

గోదావరి పుష్కరాలు-2027కు భారీ ఏర్పాట్లు..

- నాలుగు రోజులుగా జలదిగ్బంధంలో 500 కుటుంబాలు..
- పట్టించుకోని అధికార యంత్రాంగం?
- ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన పౌర సంక్షేమ సంఘం.. తక్షణ సహాయం అందించాలని డిమాండ్

5



బల్దియా అధికారుల ఆస్తుల చిట్టా బయటపెట్టేది ఎవరు?

- ప్రతి ఏటా ఆస్తుల వివరాలు సమర్పించాలన్న నిబంధనలు!
- తెలంగాణ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్‌లోని రూల్ 9 అమలు చేస్తున్నారా?
- కుటుంబ సభ్యులు, ఇతరుల పేర్లపై ఉన్న ఆస్తుల వివరాలు వెల్లడిస్తున్నారా?
- ఆదాయానికి మించి ఆస్తులున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ ఎప్పుడు?
- వేలాది భవన నిర్మాణాల్లో అక్రమం ఎన్ని? సక్రమం ఎన్ని?
- లేఅవుట్ల వ్యవహారాలపైనా ప్రత్యేక ఆడిట్ అవసరం!

8

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

కాలచక్రం "కక్ష "పడుతుంది!



తస్మాత్ జాగ్రత్త వెంటాడి వెంటాడి వేధిస్తుంది

అగ్రరాజ్యాల అహంకారాన్ని అస్తమింప చేస్తుంది

అధికారంతో విర్రవీగితే అదోగతి పాలవ్వక తప్పదు

రాజకీయ అధికార పదవనే అహంకారం మనిషిని పతనం చేస్తుంది

రాజకీయ నాయకులారా సామాన్య జీవితాలకు అలవాటు పడండి

రాజకీయంలో రాజభోగాలు అనుభవించడానికి పదవులు ఎప్పుడు శాశ్వతం కాదు

అగ్రరాజ్య అధినేత ట్రంప్ ను ఒక్కసారిగా కూల్చేయబోతున్న ప్రజాస్వామ్యవాదులు

దేశ ప్రధాని మోడీ పరిస్థితి ఇంచుమించు అదే తీరు

అహంకారంతో విర్రవీగితే అదిరిపోయే గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది

అగ్ర రాజ్యాలు సామాన్య దేశాల కన్నా పలుచనైపోతున్నాయి

అగ్రరాజ్యాల నాయకుల తీరు ఆయా దేశాలను పతనం చేస్తున్నాయి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధికారం అడ్డం పెట్టుకొని అహంకారాన్ని పెంపొందించుకుంటే అహంకారంతో కూడిన రాజరికపు పోకడలను కూకటివేళ్లతో సహా పెరికి వేయడానికి ప్రజాస్వామ్యవాదులు ఎప్పుడు సంసిద్ధంగా ఉంటారని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు. ప్రపంచాన్ని శాసించాలనుకునే అగ్రరాజ్యాలు రాజ్యాధికారాన్ని సాధించుకున్నాక అహంకారపు పోకడలకు అలవాటు పడి వాళ్ళ మనోభావాలు, మనస్సాక్షిని పూర్తిగా దెబ్బతీసుకుంటున్నారని ఆయా రాజ్యాలు వాళ్ల పరిపాలనలో కొనసాగిస్తున్న విధివిధానాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశంగా చలామణి కొనసాగిస్తున్న అమెరికా, సాంకేతికంగా తిరుగు లేదని చాటి చెప్పుకునే ఇజ్రాయిల్, ప్రపంచంలో మత బలాన్ని నిరూపించుకోవడానికి ఉరకలాడుతున్న భారతదేశం అగ్రగామి దేశాలలో పోటీపడుతూ ప్రపంచాన్ని శాసించాలని చూస్తున్నటువంటి ప్రయత్నాలు పూర్తిగా విఫలమవుతున్నట్లుగా కనిపిస్తున్నాయన్నారు. ప్రధానంగా ఈ మధ్యకాలంలో ప్రపంచంలో మూడవ ప్రపంచ యుద్ధానికి తెరలేపిన మూడు దేశాలు అల్లర్లను ప్రేరేపిస్తూ అశాంతిని నెలకొల్పాయని బాహాటంగా తెలుస్తుందన్నారు. యుద్ధ వాతావరణం తయారు చేస్తూ ఇతర దేశాలపై కారణం లేకుండా ఆధిపత్యాలను చెలాయించాలని ప్రయత్నం చేయడం ఆయా దేశాల అగ్రనేతల అహంకారానికి అద్దం పట్టినట్టుగా కనిపిస్తుందన్నారు. ముగ్గురు ప్రధాన మంత్రులు ఆయా దేశాలను పాలించ చేతగాక పక్క దేశాల సాకులు చెప్పుకుంటూ తమ దేశాలను కాపాడుకుంటున్నామని ఆయా దేశ ప్రజలను నమ్మించే ప్రయత్నంలో రాజకీయ అహంకారపు దుర్బుద్ధి నుస్పష్టంగా కనపరుస్తున్నారని అన్నారు.

గత్యంతరం లేకనే గాండ్రిస్తున్నారు.

అగ్రదేశాల నాయకులమని చెప్పుకునే ట్రంపు, నెతన్యాహు, మోడీ, వాళ్ళ దేశ ప్రజలను పాలించే విధానాలు గదితప్పుతున్నందువల్ల గత్యంతరం లేకనే ప్రతిపక్షాలపై విరుచుకుపడుతూ వాళ్ల వాళ్ల దేశాల్లో వాళ్ల సొంత రాజకీయ విధానాలను అమలు పరచడం కోసం ఆయా దేశాల ఉనికిని పూర్తిగా దెబ్బతీస్తున్నారు అంటూ మండిపడ్డారు. అమెరికా లాంటి దేశం ఇజ్రాయిల్ లాంటి దేశం భారతదేశం లాంటి దేశం చివరకు ఆర్థిక లేమిలో కొట్టుమిట్టాడాల్సిన పరిస్థితిలు ఏర్పడుతుండడం దేశ ప్రధానుల అహంకారం మాత్రమే కారణమని చెప్పుకోక తప్పదు అన్నారు. గత రెండు సంవత్సరాలుగా మూడు దేశాలలో ప్రధాన మంత్రుల పరిపాలన అస్తవ్యస్తంగా ఉండటమే కాకుండా ప్రజలకు సంబంధం లేని పాలనను కొనసాగిస్తూ వాటినే ప్రజలపై రుద్దడం కోసం బలవంతపు ఒత్తిడితో కూడిన పరిపాలనను అందిస్తున్నందున మూడు దేశాల ప్రధానులలో అహంకారం పతాక స్థాయికి, పరాకాష్టకు చేరిపోయిందని చెప్పుకోవాలన్నారు. ఒకరిని మించి మరొకరు అహంకారపూరితమైన స్వభావాన్ని ప్రదర్శిస్తూ దేశాలను పట్టించుకోకుండా ఇతర దేశాలపై అబాండాలు వేస్తూ ఇతర దేశాలపై దాడులు చేస్తూ ఇతర దేశాల సిరిసంపదలను ఆస్తులను ధ్వంసం చేసే కార్యక్రమంలో భాగంగా యుద్ధ వాతావరణాలను తలపిస్తూ సైనికుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని మండిపడ్డారు. అమెరికా సుదీర్ఘకాలంగా ఆఫ్ఘనిస్తాన్ లాంటి దేశంపై సుమారు 20 సంవత్సరాలు యుద్ధ వాతావరణం అంటిపెట్టుకొని ఉందని, ఇజ్రాయిల్ ఇరాన్ దేశాన్ని పూర్తిగా నాశనం చేయాలని ప్రయత్నాలు చేస్తుందని, అదే సందర్భంలో భారతదేశం పాకిస్తాన్ తో సమయానుకూలంగా యుద్ధాలు చేస్తూనే చైనా లాంటి దేశాన్ని శత్రువుగా మార్చేసి దేశ ప్రజలకు యుద్ధ వాతావరణాలపై లేనిపోని సాంకేతాలను కల్పిస్తూ ప్రజల మనోభావాలను పూర్తిగా దెబ్బతిస్తున్నాయని అన్నారు. కారణాలు లేకుండా యుద్ధాలు జరగడం అనేది ప్రపంచ దేశాల్లో ఈ మూడు దేశాలు మాత్రమే ప్రయత్నం చేయడం వికారంగా ఉందన్నారు. కొన్ని సందర్భాల్లోనైతే యుద్ధ వాతావరణల కోసం సమస్యలను వీళ్లే సృష్టిస్తూ యుద్ధాలకు తెరలేపుతూ దానిని రాజకీయాల లబ్ధికోసం వాడుకోవడానికి సర్వవిధాల ప్రయత్నాలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఆస్తి నష్టం ప్రాణ నష్టం ప్రాంతం నష్టం ఆయా దేశాల పట్ల సత్సంబంధాల నష్టాలు తీవ్రస్థాయిలో పెరిగిపోతున్నప్పటికిని ఇతర దేశాల మనోభావాలను దెబ్బతీసైనా పర్వాలేదు వాళ్లు అనుకున్న కక్ష సాధింపులు, రాజకీయ లక్ష్యాలను నెరవేర్చుకోవడం కోసం రహస్య ఒప్పందాలను కుదురుచుకుంటూ ఒక దేశం ఇతర దేశాలపై యుద్ధాలు చేస్తున్న సందర్భంలో ఒకరికి ఒకరు సహకరించుకుంటూ యుద్ధ వాతావరణం ఏర్పాటు చేయడం అగ్రదేశాల పాలనలలో అహంకారపు రాజరిక పోకడలు కొట్టాల్సినట్టు కనిపిస్తున్నాయని అన్నారు. రెండు సంవత్సరాలుగా మూడు దేశాలలో ప్రజా వ్యతిరేక విధానాలతో కూడిన పరిపాలన సాగుతున్నందున ఆయా దేశాల ప్రజలు ప్రధాన మంత్రులపై వాళ్ల పాలనలపై ఆశలు కొట్టేసుకొని ప్రభుత్వాలతో సంబంధం లేకుండా చేతి పనులపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. అమెరికాలో అహంకారం, ఇజ్రాయిల్ లో ఆధిపత్యం వైఖరి, భారతదేశంలో మతం మాఫియా పొగడలు ఆయా దేశాల అభివృద్ధిని పూర్తిగా నాశనం చేస్తున్నాయని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల సమస్యలను తీర్చాల్సిన ప్రధాన మంత్రులు ప్రజా సమస్యలపై పట్టింపు లేకుండా పరిపాలనను కొనసాగిస్తూ ఇతర దేశాలను నాశనం చేసే బిజీలో పడి సొంత దేశాల అభివృద్ధిని గాలికి వదిలేస్తున్నారని అన్నారు. ఆయా దేశాల్లో పేరుకుపోతున్న ప్రధాన సంస్థల పరిష్కారాలన్నీ పక్కదారి పట్టియడం కోసం మతపరమైన విద్వేషాలను రాజకీయపరమైన విద్వేషాలను యుద్ధపరమైన విద్వేషాలను ఆర్థిక దోపిడీ పరమైన విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. మూడు దేశాల్లో ప్రధాన మంత్రుల హవా మాత్రమే కొనసాగబడే విధంగా ఆయా దేశ ప్రజలు ప్రధాన మంత్రులకు భక్తిపరుల్లాగా తయారవ్వడం కోసం కొన్ని వర్గాల సమూహాలను తయారు చేసుకొని వాళ్లతో భజన చేయించుకుంటూ రాజకీయ అధికార పదవిని అడ్డం పెట్టుకొని ఊహకందని అహంకారాన్ని పెంపొందించుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఆయా దేశాలను పాలించే ధైర్య సాహసాలు లేకనే సాకులతో పరిపాలన గడుపుతూ ప్రజా వ్యతిరేక విధానాలను బలపరుచుకుంటూ తమకు తామే తిరుగులేని నేతలుగా ప్రపంచ దేశాలకు చాటి చెప్పుకునే ప్రయత్నం మెండుగాను దండిగాను చేస్తున్నారన్నారు.

వ్యక్తిత్వ అహంకారమే వణుకు పుట్టేలా చేస్తుంది.

ఏ దేశ పాలకులైన అహంకారాన్ని అడ్డం పెట్టుకొని పరిపాలన కొనసాగిస్తే వాళ్ళు పెంపొందించుకున్న అహంకారమే ఒక దినాన వాళ్లకు వణుకు పుట్టేలా చేస్తుందని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదు అహంకారం వ్యక్తిగత పీఠాలను కూల్చేస్తుందని గమనించలేని ప్రతి నాయకుడు వాళ్ళ అధికార పదవులు చివరి దినాల్లో వణుకు పుట్టేలాంటి పరిస్థితులను ఎదురుకోక తప్పదు అంటూ హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో ప్రజాస్వామ్యవాదులు ఏకంగా దేశ ప్రధానులపై తిరుగుబాటును ప్రదర్శించడాన్ని ప్రజాస్వామ్య వ్యతిరేక వాదులు తట్టుకోలేకపోతున్నప్పటికిని, జీర్ణించుకోలేకపోతున్నప్పటికిని అహంకారపూరితమైన నిర్బంధాలలో కొట్టుమిట్టాడుతున్న ప్రజాస్వామ్యాన్ని ప్రజల హక్కులను కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య వాదుల చేస్తున్న ఒంటరి పోరాటాలను కచ్చితంగా సమర్థించి తీరాలంటూ వాళ్ళు చేయుచున్న పోరాటాలకు తోడ్పాటును అందించాల్సిన బాధ్యత ఆయా దేశాల్లోని ప్రతి పౌరులపై ఉందని గుర్తు చేశారు. ప్రధాన మంత్రుల అహంకారం కేంద్ర మంత్రులకు, కేంద్ర మంత్రుల అహంకారం ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ఆయా రాష్ట్ర ముఖ్యమంత్రి అహంకారం ఆయా రాష్ట్రాల మంత్రులకు, ఆయా రాష్ట్రాల మంత్రుల అహంకారం ఆయా రాష్ట్రాల ప్రజాప్రతినిధులకు, వలస పోకడల లాగా పాతి పోతుందని భావించాల్సి ఉంటుందందున దాని మూలంగానే మూడు దేశాల ప్రజలు ముప్పుతిప్పలు పడుతున్నారని పేర్కొన్నారు. అన్ని దేశాలు ఆయా ప్రభుత్వ పాలనలను కుదించుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంటే భారతదేశంలోని రాజకీయ పరిపాలన మాత్రం ఐదు సంవత్సరాల కాల పరిమితిని కొనసాగిస్తూ దేశాన్ని తీవ్రస్థాయిలో పతనం చేయడమే కాకుండా బ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. ఇజ్రాయిల్ దేశమైనా అమెరికాలాంటి దేశమైన భారతదేశ జనాభాలో పావు వంతు ఉండలేని పరిస్థితులు కలవని అలాంటి భారతదేశం అమెరికా లాంటి దేశంపై ఇజ్రాయిల్ లాంటి దేశంపై ఆధారపడడం దేశ చరిత్రకు పట్టిన చెదల లాంటిదని గుర్తు చేశారు. కాలక్రమేన దేశాన్ని పాలిస్తున్న పాలకులు దేశ అభివృద్ధిని కోరుకోవాలి గాని దేశ నాశనాన్ని దేశంలోని వ్యవస్థలను నిర్వీర్యం చేయడానికి దేశంలోని ఆర్థిక సంపదను దోచుకోవడాన్ని దేశ ప్రజలను లేనిపోని కష్టాలకు నెట్టివేస్తూ వ్యక్తిగత అహంకారాన్ని బలపరుచుకునే స్వభావాన్ని ఎంతకాలం కొనసాగించిన చివరకు రాజకీయ గడ్డు కాలం ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురైనప్పుడు ట్రంపులాంటి నేతైన నెతన్యాహు లాంటి నేతైన చివరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నేతైన ప్రజాస్వామ్యవాదులు చేస్తున్న పోరాటాలకు తలొగ్గి వాళ్లు నివాసం ఉంటున్న నాలుగు గోడల మధ్య గదిలో కుమిలిపోయేలాంటి గడ్డుకాలాలను ఎదురుకోక తప్పదు అంటూ హెచ్చరించారు. ప్రజలు ప్రజలను పాలించుకోవడం కోసం ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటే ప్రజలు ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వాలు ప్రజలను నాశనం చేస్తామంటే ఎలా ఊరుకునేది అంటూ హెచ్చరించారు. అమెరికాలో ప్రజాస్వామ్యవాదుల బలనిరూపణలో ట్రంపు ఒక్కసారిగా దెబ్బతిన్నాడని దానిని చూసైనా ఇతర దేశాల ప్రధాన మంత్రులు సిగ్గు తెచ్చుకోవాలని హెచ్చరించారు. కాలచక్రం గమనంలో కరిగిపోయే మాయలు లాంటి అధికార పదవుల కోసం అహంకారంతో కూడిన నాశన కూపాలను నాయకులు ఏర్పాటు చేసుకుంటున్నారని దానినే అహంకారంతో కూడిన స్వభావం అంటూ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ నాయకుడు ఎంతలా అహంకారాన్ని ప్రదర్శిస్తే అంతటి నాశనాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నది గమనించి తీరాలన్నారు. ఏ దేశ చరిత్ర నైనా పాలకులు రాసింది కాదని ప్రజలే తమ తీర్పుతో చరిత్రలను సృష్టించుకోగలరన్న వాస్తవమైన సంఘటనలను వాస్తవమైన విషయాలను ప్రతి పాలకుడు గమనించి తీరాల్సిందే అన్నారు. అధికారం నెత్తికెక్కితే గర్వం తయారవుతుందని అలాంటి గర్వం ఒక్కసారిగా మనిషిని పతనం చేస్తుందని గుర్తించకపోతే ప్రజాస్వామ్యవాదుల రూపంలో కాలం ఇచ్చే తీర్పు కలకాలం కోలుకోకుండా చేస్తుందన్న సంగతిని అగ్రదేశాలైన ప్రధాన మంత్రులు లాంటి నాయకులు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు గుర్తించి మెదులుకోవాలన్నారు. ఏ దేశంలో చూసినా ప్రజాస్వామ్య వాదులపై జరుగుతున్న చిత్రహింసలతో కూడిన దాడులు పూర్తిగా మానివేయడం లేనియెడల ప్రజాస్వామ్య వాదులే రాజకీయ నాయకుల అహంకారాన్ని అణిచివేస్తారన్నది గుర్తుపెట్టుకోవాలన్నారు. భారతదేశంలో ఒక్క వ్యక్తి ప్రధానమంత్రి అని చెప్పుకుంటూ 147 కోట్ల ప్రజల జీవితాలను బజారున క్రీడుస్తున్నాడని దానిని దేశ ప్రజలు తిప్పికొట్టాలంటూ పిలుపునిచ్చారు. భారతదేశంలో రాజకీయ ఎన్నికల విధానంతో పాటు రాజకీయ పరిపాలన కాలపరిమితి కచ్చితంగా కుదిరించబడాలని అవసరం అనుకుంటే సుషాలమైన ప్రాంతాలతో కూడిన భారతదేశ రెండు దేశాలుగా విభాగింపబడి ప్రజలకు సేవలు అందించబడాలని కోరారు.

దళిత క్రైస్తవ యువతులపై దాడి ఘటనపై మహిళా కమిషన్‌కు వినతి

నిందితులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలి

బాధితులకు రక్షణ, ఆర్థిక పరిహారం కల్పించాలి

మల్కాజిగిరి, నవంబర్ 6(జై భీమ్ న్యూస్):



హైదరాబాద్‌లో ఇద్దరు దళిత క్రైస్తవ యువతులపై జరిగిన దాడి, అసభ్యకర దూషణలు, లైంగిక వేధింపుల ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన నిందితులందరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు న్యాయవాది తిప్పరపు కీర్తి కుమార్ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌ను కోరారు. ఈ మేరకు నవంబర్ 6న మహిళా కమిషన్ సభ్యురాలు ఉజ్మా ఆషైకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. సుమారు రెండు నెలల క్రితం హైదరాబాద్‌లో ఇద్దరు యువతులు వెళ్తుండగా కొందరు వ్యక్తులు వారిని అడ్డగించి, వారి సంచులను తనిఖీ చేస్తూ దురుసుగా ప్రవర్తించినట్లు తెలిపారు. తాము పరిచయస్తురాలిని కలవడానికి వచ్చామని యువతులు వివరణ ఇచ్చినప్పటికీ వినకుండా వారిని వేధింపులకు గురిచేశారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఒక యువతిపై చేయి చేసుకుని చెంపదెబ్బ కొట్టడంతో ఆమె కళ్లద్దాలు సైతం ఎగిరిపడ్డాయని, ఇద్దరు యువతులను బహిరంగంగా అసభ్య పదజాలంతో దూషించి అవమానించారని వివరించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు నవంబర్ 3న సామాజిక మాధ్యమాల్లో వెలుగులోకి రావడంతో ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. దాడి అనంతరం బాధిత యువతులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని, ఇంటి నుంచి బయటకు రావడానికి సైతం భయపడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఒక నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిసిందని, అయితే ఈ ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్న మిగతా వ్యక్తులతో పాటు వెనుక నుంచి ప్రేరేపించిన వారిని కూడా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంలోని వర్తించే సంబంధిత కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని కోరారు. మహిళా కమిషన్ సభ్యులు బాధిత యువతుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారిని పరామర్శించి భరోసా కల్పించాలని, బాధిత కుటుంబాలకు పోలీసు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బాధితులకు చట్టప్రకారం తక్షణ ఆర్థిక పరిహారం అందించడంతో పాటు నాణ్యమైన మానసిక కౌన్సెలింగ్ కల్పించాలని ప్రభుత్వానికి సూచించాలని కోరారు. కేసు విచారణను వేగవంతం చేసి ప్రత్యేక న్యాయస్థానం ద్వారా విచారణ జరిపించేలా చర్యలు తీసుకోవాలని, నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా చూడాలని తిప్పరపు కీర్తి కుమార్ మహిళా కమిషన్‌ను కోరారు. భవిష్యత్తులో మహిళలపై, ముఖ్యంగా దళితులు, అణగారిన వర్గాలకు చెందిన యువతులపై ఇలాంటి దాడులు, వేధింపులు పునరావృతం కాకుండా మహిళా కమిషన్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన తన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

కొడంగల్ అభివృద్ధికి రూ.9,053 కోట్లతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రణాళిక

నవంబర్ 7 నుంచి 9 వరకు ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటన

13 కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పో ప్రారంభం

విద్య, వైద్యం, పరిశ్రమలు, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం

పర్యటన ముగింపులో హకీంపేటలో భారీ రైతు బహిరంగ సభ




కొడంగల్, నవంబర్ 6(జై భీమ్ న్యూస్):

తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలో సుమారు రూ.9,053.48 కోట్ల విలువైన 13 కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు నవంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పర్యటన చేపట్టనున్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ అధికారులు పర్యటన షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రెండు రాత్రులు కొడంగల్‌లోనే బస చేయనున్నారు. నవంబర్ 7న ఉదయం 11 గంటలకు హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభిస్తారు. అనంతరం రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహిస్తారు. పారిశ్రామికవేత్తలతో సమావేశమై పెట్టుబడుల అవకాశాలపై చర్చిస్తారు. రాత్రికి కొడంగల్ చేరుకుని అక్కడే బస చేస్తారు. నవంబర్ 8న హకీంపేటలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమై, ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. హకీంపేటలో నూతనంగా నిర్మించిన పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలను ప్రారంభిస్తారు. బొంరాస్‌పేట, కొడంగల్, దుద్యాల మండలాల్లో పోలీస్ స్టేషన్లు, ఇతర ప్రభుత్వ భవనాలను ప్రారంభించనున్నారు. నాచారం వద్ద రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2 పనులకు శంకుస్థాపన చేస్తారు. కోస్గిలో సైన్స్ మ్యూజియం, దౌలతాబాద్‌లో జూనియర్ కళాశాల, బాలంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఆ రాత్రి కూడా కొడంగల్‌లోనే బస చేస్తారు. నవంబర్ 9న పర్యటన ముగింపులో భాగంగా హకీంపేటలో ఏర్పాటు చేసే భారీ రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ మూడు రోజుల పర్యటనలో చేపట్టనున్న కార్యక్రమాల ద్వారా కొడంగల్ నియోజకవర్గంలో వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, రవాణా రంగాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రభుత్వ పథకాల లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి





నిధుల వినియోగం, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

జనవరి మొదటి వారంలోగా సమగ్ర శిక్ష, పీఎం శ్రీ నిధుల వినియోగం పెంచాలి

మార్చి నెలాఖరులోగా 12 కోట్ల పనిదినాల కల్పన లక్ష్యం

లబ్ధిదారులకు ఉచిత ఇసుక, సబ్సిడీ సిమెంట్ అందించాలి

కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజ్జు ఆదేశాలు

వరంగల్, నవంబర్ 6, 2026 (జై భీమ్ న్యూస్):

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు ఆదేశించారు. విద్య, ఉపాధి కల్పన, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధులను జనవరి మొదటి వారంలోగా గరిష్ట స్థాయిలో వినియోగించాలని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలను నాణ్యతతో అమలు చేయాలని ఆదేశించారు.వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నవంబర్ 15లోగా చేతిపంపులు, బోర్‌వెల్ల మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.వీబీజీఆర్ఏఎంజీ పథకం ద్వారా మార్చి నెలాఖరులోగా 12 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని, చేపట్టే పనుల్లో నాణ్యత పాటించాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులకు ఉచిత ఇసుక, రూ.230కే సిమెంట్ బస్తా అందించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. అదనపు కలెక్టర్లు ఎల్. కిషోర్ కుమార్, వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, డీఆర్డీఓ నాగ పద్మజతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆరోపణలు ఒకవైపు.. ఖండన మరోవైపు..!

హనుమకొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ వ్యవహారంపై విచారణతోనే స్పష్టత



హనుమకొండ, 6 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

హనుమకొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల పేరుతో అదనపు వసూళ్లు జరుగుతున్నాయంటూ వచ్చిన ఆరోపణలపై ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ స్పందించారు. తనపై వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవమని ఖండించారు. ఈ వ్యవహారంపై జై భీమ్ ప్రతినిధి వివరణ కోరుతూ ప్రశ్నించినప్పుడు, తనపై ఆరోపణలకు సంబంధించి ఎవరి వద్దనైనా ఆధారాలు ఉంటే రిజిస్ట్రార్ లేదా డీఐజీకి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందినట్లయితే తాను పూర్తి వివరణ ఇస్తానని తెలిపారు.ఇటీవల హనుమకొండ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నప్పటికీ గజానికి రూ.200 చొప్పున అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి. డబ్బులు చెల్లించకపోతే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం జరుగుతోందని కొందరు బాధితులు ఆరోపిస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారిని ప్రశ్నించగా, ఈ ఆరోపణలను పూర్తిగా తోసిపుచ్చుతూ ఆధారాలతో ఉన్నతాధికారులను ఆశ్రయించాలని స్పష్టం చేశారు.

విచారణతోనే తేలనున్న వాస్తవాలు!

ఒకవైపు అదనపు వసూళ్లు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వినిపిస్తుండగా, మరోవైపు అవన్నీ అవాస్తవమని సంబంధిత అధికారి ఖండించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో ఈ వ్యవహారంలో అసలు వాస్తవాలు ఏమిటన్నది తేలాల్సి ఉంది. రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు స్వతంత్రంగా విచారణ చేపట్టి, ఫీజుల చెల్లింపుల రికార్డులు, రిజిస్ట్రేషన్ లావాదేవీలు, బాధితుల ఫిర్యాదులను పరిశీలిస్తే ఆరోపణల్లో నిజానిజాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.ప్రజలకు పారదర్శకమైన రిజిస్ట్రేషన్ సేవలు అందించడం శాఖ బాధ్యత. ఆరోపణలు నిజమా, అవాస్తవమా అన్నది విచారణ ద్వారా స్పష్టత రావాల్సి ఉంది. ఈ వ్యవహారంపై జిల్లా రిజిస్ట్రార్, డీఐజీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి

సాధారణ ప్రసవాల పెంపు, వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

డెంగ్యూ, మలేరియా నివారణకు విస్తృత చర్యలు

మాతా శిశు ఆరోగ్య సేవలపై నిరంతర పర్యవేక్షణ

వైద్యాధికారులకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాలు





వరంగల్, నవంబర్ 6, 2026 (జై భీమ్ న్యూస్):

జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్దేశిత లక్ష్యాలను సాధించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతిపై డీఎంహెచ్ఓ, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణుల నమోదు, మాతా శిశు ఆరోగ్య సేవలను పర్యవేక్షించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. అధికంగా సిజేరియన్లు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి కారణాలను విశ్లేషించాలని ఆదేశించారు.డెంగ్యూ, మలేరియా నియంత్రణకు క్షేత్రస్థాయి సర్వేలు, డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, క్షయవ్యాధి నిర్ధారణ, చికిత్సను మెరుగుపరచాలని తెలిపారు. హైపర్‌టెన్షన్, మధుమేహ పరీక్షలను వంద శాతం పూర్తి చేయడంతో పాటు టీకా కార్యక్రమాలు, పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పెండింగ్ డీబీటీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి అర్హులకు ప్రయోజనాలు అందించాలని, జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యాచరణతో ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేయాలని ఆదేశించారు.

కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్

సమీక్ష అనంతరం ఎన్‌టీఈపీ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుమలత కలెక్టర్‌ను కలిసి క్షయ నియంత్రణ కార్యక్రమంలో డీబీటీ ప్రక్రియ వేగవంతం, జోష్ టీమ్‌ల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రాజారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని వైద్యాధికారులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల్లా ఆలోచించండి.. ఆవిష్కర్తల్లా ఆచరించండి

విద్యార్థుల్లో స్టార్టప్ ఆలోచనలు, వ్యాపార నైపుణ్యాల పెంపునకు కేయూ లో ప్రత్యేక కార్యక్రమం

'ఐడియా టు ప్రోటోటైప్' పై అవగాహన

ప్రయోగాలు, పరిశీలనలతో ఆలోచనలకు రూపం ఇవ్వాలి

విద్యార్థులకు సూచించిన ఎంట్రప్రెన్యూరాలజీ వ్యవస్థాపకులు విశాల్ రెడ్డి





కేయూ క్యాంపస్, నవంబర్ 6, 2026 (జై భీమ్ న్యూస్)

విద్యార్థులు శాస్త్రవేత్తల్లా ఆలోచిస్తూ నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని హైదరాబాద్‌కు చెందిన ఎంట్రప్రెన్యూరాలజీ వ్యవస్థాపకులు విశాల్ రెడ్డి సూచించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని కే-హబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో స్టార్టప్ ఆలోచనలు, వ్యాపార నైపుణ్యాలను పెంపొందించేందుకు సెనేట్ హాల్‌లో 'ఐడియా టు ప్రోటోటైప్' అంశంపై విద్యార్థి అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విశాల్ రెడ్డి మాట్లాడుతూ, ఊహలు, అంచనాలకే పరిమితం కాకుండా శాస్త్రీయ ప్రయోగాలు, పరిశీలనలు, ధ్రువీకరించిన పరిజ్ఞానంతో స్టార్టప్‌లను అభివృద్ధి చేయాలని తెలిపారు. సమస్యకు తగిన పరిష్కారం గుర్తించడం, కనీస ఆచరణీయ ఉత్పత్తి రూపకల్పన, ప్రోటోటైప్ అభివృద్ధి, బిల్డ్--మెజర్--లెర్న్ విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.స్టార్టప్ ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా మార్చడంలో సైన్స్, సృజనాత్మకత, నిరంతర అభ్యాసం కీలకమని వివరించారు.ఈ కార్యక్రమంలో రూసా 2.0 నోడల్ అధికారి ప్రొఫెసర్ ఆర్. మల్లికార్జున రెడ్డి, కే-హబ్ డైరెక్టర్ డాక్టర్ సవిత జ్యోత్స్న, కోఆర్డినేటర్లు బి. కిరణ్ కుమార్, ఎ. సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్టార్టప్‌లు, నూతన ఆవిష్కరణలు, ప్రోటోటైప్ రూపకల్పనపై అవగాహన పొందారు. కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగుతుందని, విద్యార్థులకు ప్రయోగాత్మక అవగాహన కల్పిస్తున్నామని కే-హబ్ డైరెక్టర్ డాక్టర్ సవిత జ్యోత్స్న తెలిపారు.

ఇన్‌చార్జి అదనపు కమిషనర్ ఎస్. సమ్మయ్యకు ఘన సన్మానం

జేఏసీ ఆధ్వర్యంలో శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కారం



వరంగల్, 6 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్):

గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ ఇన్‌చార్జి అదనపు కమిషనర్‌గా ఎస్. సమ్మయ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నగరపాలక సంస్థ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు బొట్ల రమేష్, గౌరవ అధ్యక్షులు ఏ. ధర్మరాజు, కోశాధికారి కె. స్వర్ణన్ రాజు, కార్యదర్శి బాలు నాయక్‌తో పాటు కార్యవర్గ సభ్యులు సమ్మయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన బాధ్యతల్లో ఎస్. సమ్మయ్య మరిన్ని విజయాలు సాధించాలని, నగరపాలక సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే

హనుమకొండ । నవంబర్ 6 । జై భీమ్ న్యూస్



హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన చిన్నారులు తమ స్వహస్తాలతో రూపొందించిన అందమైన మట్టి దీపాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుకు అందజేశారు. సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.చిన్నారులు ఎంతో ఆసక్తి, శ్రద్ధతో మట్టి దీపాలను తయారు చేయడం పట్ల ఎమ్మెల్యే నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. వారి సృజనాత్మకత, ప్రతిభను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లోనూ రాణించగలరని పేర్కొన్నారు.ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు స్వతంత్రంగా తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులను తీర్చిదిద్దుతూ, వారికి శిక్షణ అందిస్తున్న మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు రామలీలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

ఎంజీఎం భోజనంపై ఆరోపణలు అవాస్తవం అంటున్న ఆర్ఎంఓ..!

క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఎందుకు?
కాంట్రాక్టర్ పనితీరును పర్యవేక్షించడంలో అధికారుల పాత్ర ఏమిటి?
రోగులకు నాణ్యమైన భోజనం అందేలా సూపరింటెండెంట్ చర్యలు తీసుకుంటారా?

వరంగల్, 6 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

ఉత్తర తెలంగాణకు తలమానికంగా ఉన్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజన నాణ్యతపై గతంలో వెలుగులోకి వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆసుపత్రి ఆర్ఎంఓ వివరణ కోరగా, రోగులకు నిర్ణీత మెనూ ప్రకారమే ఆహారం అందిస్తున్నామని, భోజన నాణ్యతపై వస్తున్న వార్తలు అవాస్తవమని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అధికారుల వివరణకు భిన్నంగా ఉన్నాయనే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

వారం రోజుల మెనూ అమలేది?

గడచిన వారం రోజుల పాటు నిర్ణీత మెనూకు అనుగుణంగా భోజనం అందించడంలో అనేక లోపాలు ఉన్నాయి అంతేకాకుండా, ఒకరోజు రోగులకు దొడ్డు బియ్యంతో భోజనం పెట్టారని పేషెంట్లు, వారి బంధువులు వాపోతున్నారు. నాణ్యమైన ఆహారం అందించాల్సిన ఆసుపత్రిలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఎదురవుతున్నాయని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెనూ ప్రకారమే ఆహారం అందిస్తున్నామన్న ఆర్ఎంఓ వివరణకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు మధ్య వ్యత్యాసం ఏమిటన్నది ఉన్నతాధికారులు తేల్చాల్సిన అవసరం ఉంది.



రోగుల ఆరోపణలు పట్టించుకునేదెవరు?

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి రోగులకు పౌష్టికాహారం ఎంతో అవసరం. అలాంటి వారికి అందించే భోజనంలో నాణ్యత లోపిస్తోందని, పాలు, గుడ్లు, కూరగాయల పంపిణీలో సమస్యలు ఉన్నాయని రోగుల బంధువులు గతంలో ఆరోపించారు. భోజనం తినలేక బయట నుంచి ఆహారం తెప్పించుకుంటున్న పరిస్థితులు కూడా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రోగులు, వారి బంధువులు చేసిన ఆరోపణలను పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేయడం కంటే, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించడం అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సూపరింటెండెంట్ స్పందించాలి

ఆర్ఎంఓ ఇచ్చిన వివరణతోనే ఈ వ్యవహారానికి ముగింపు పలకకుండా ఎంజీఎం సూపరింటెండెంట్ స్వయంగా ఆహార పంపిణీని పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. వార్డుల్లో రోగులకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం, పాలు, గుడ్ల నాణ్యత, పరిమాణంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. ఆహార సరఫరా రికార్డులు, కాంట్రాక్టర్ బిల్లులు, మెనూ అమలును కూడా పరిశీలించాలి. రోగులు చెబుతున్నది అవాస్తవమా? అధికారులు చెబుతున్నదే వాస్తవమా? లేక కాంట్రాక్టర్ నిర్వహణలో లోపాలున్నాయా? అన్నది సమగ్ర విచారణతో తేలాల్సి ఉంది. పేద రోగులకు అందాల్సిన ఆహారం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా నాణ్యతతో వారి ప్లేట్లలోకి చేరేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బీసీలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

జీవో నంబర్ 14 రద్దు చేసే వరకు దశలవారీగా పోరాటం: దాస్యం వినయ్ భాస్కర్



వరంగల్, నవంబర్ 6, 2026 (జై భీమ్ న్యూస్):

బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. జీవో నంబర్ 14లో మార్పులను నిరసిస్తూ శుక్రవారం కేయూ జంక్షన్‌లోని మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహం వద్ద బీసీ ప్రజాసంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. బీసీల ఆత్మగౌరవ భవనాల నిర్మాణం, సంక్షేమ పథకాలు, కులవృత్తుల అభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. బీసీ సంక్షేమానికి ఏటా రూ.20 కోట్లు కేటాయించాలన్న అంశంతో పాటు, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, 42 శాతం రిజర్వేషన్లు, కాంట్రాక్టుల్లో రిజర్వేషన్ల హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. గతంలో కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల కోసం కేటాయించిన భూముల విషయంలో జీవో నంబర్ 14 తీసుకురావడం వెనుక ఉద్దేశాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు చేపల పంపిణీ, బీసీ బంధు వంటి పథకాల ద్వారా ఆర్థిక చేయూత అందించగా, ప్రస్తుత ప్రభుత్వం బీసీల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం లేదని విమర్శించారు. నేత కార్మికుల సహకార సంఘాలకు ప్రభుత్వ ఆర్డర్లు ఇవ్వడం లేదని, చెరువుల నిర్వహణలో నిర్లక్ష్యం వల్ల మత్స్యకారుల ఉపాధి దెబ్బతింటోందని ఆరోపించారు. బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల భూముల విషయంలో పారదర్శకత పాటించాలని, జీవో నంబర్ 14ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో రద్దు చేసే వరకు బీసీ సంఘాలు, దళిత, బీసీ విద్యార్థులను కలుపుకొని దశలవారీగా ఉద్యమాలు చేపడతామని దాస్యం వినయ్ భాస్కర్ హెచ్చరించారు.

మొరసు తుపానుతో దెబ్బతిన్న కరిచర్లగూడెం-సంజీవపురం రహదారికి మరమ్మతులు ప్రారంభం

రేపు సాయంత్రంలోగా పనులు పూర్తి చేస్తాం..
పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ బాలకృష్ణ



గోపాలపురం/రాజమహేంద్రవరం, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)

మొరసు తుపాను ప్రభావంతో తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండల పరిధిలోని కరిచర్లగూడెం నుంచి సంజీవపురం వెళ్లే ప్రధాన రహదారి పలు ప్రాంతాల్లో తీవ్రంగా దెబ్బతింది. భారీ వర్షాలు, వరద ప్రవాహం కారణంగా రహదారి కోతకు గురై కొన్ని చోట్ల తెగిపోవడంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రజలకు రవాణా పరమైన ఇబ్బందులు కలగకుండా పంచాయతీరాజ్ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టి దెబ్బతిన్న రహదారికి మరమ్మతు పనులు ప్రారంభించారు. రహదారి పలు చోట్ల దెబ్బతిన్న విషయాన్ని గుర్తించిన అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి స్థానిక ప్రజలు, వాహనదారులను అప్రమత్తం చేశారు. రహదారి నష్టంపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి దృష్టికి తీసుకెళ్లినట్లు పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ బాలకృష్ణ తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. రహదారి మరమ్మతు పనులను వేగవంతం చేసి నవంబర్ 7వ తేదీ సాయంత్రంలోగా పూర్తి చేస్తామని ఎస్ఈ బాలకృష్ణ వెల్లడించారు. పనులు పూర్తయిన అనంతరం రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బియ్యం అక్రమ నిల్వలు, తూకాల్లో మోసాలపై రాష్ట్రవ్యాప్తంగా మెరుపు దాడులు

హైద్రాబాద్, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)



రాష్ట్రంలో బియ్యం కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై తెలంగాణ పౌరసరఫరాల శాఖ కొరడా ఝుళిపించింది. వినియోగదారులను దోపిడీ నుంచి రక్షించడంతో పాటు బియ్యం మార్కెట్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్, ప్రభుత్వ ఎక్స్‌అఫీషియో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. స్టీఫెన్ రవీంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ (ఈటీఎఫ్), తూనికలు, కొలతల శాఖ అధికారులు అక్టోబర్ 29 నుంచి నవంబర్ 5 వరకు సంయుక్తంగా దాడులు చేపట్టారు.

తూర్పు గోదావరిలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

రాజమహేంద్రవరం, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)

తూర్పు గోదావరి జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసింది. నవంబర్ 7వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుండగా, ఇందుకోసం రాజానగరం, నిడదవోలు, కొవ్వూరు ప్రాంతాల్లో మూడు ప్రధాన కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా 21 స్ట్రాంగ్ రూమ్‌లు, 21 కౌంటింగ్ కేంద్రాలు, 71 కౌంటింగ్ హాళ్లు, 824 కౌంటింగ్ టేబుళ్లను సిద్ధం చేయడంతో పాటు కౌంటింగ్ విధుల నిర్వహణకు 907 మంది సిబ్బందిని, 1,730 మంది సహాయక సిబ్బందిని నియమించారు. జిల్లాలోని 21 జెడ్పీటీసీ స్థానాలకు 73 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, మొత్తం 412 ఎంపీటీసీ స్థానాలకు గాను ఏడు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 405 ఎంపీటీసీ స్థానాలకు ఓట్ల లెక్కింపు నిర్వహించనుండగా, ఈ స్థానాల్లో 901 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని భద్రపరిచేందుకు కౌంటింగ్ కేంద్రాలు ఉన్న భవనాల్లోనే సంబంధిత మండలాలకు ప్రత్యేక గదుల్లో స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండపేట, రాయవరం మండలాలతో పాటు రాజమహేంద్రవరం రూరల్, కడియం, అనపర్తి, బిక్కవోలు, రంగంపేట, సీతానగరం, కోరుకొండ, రాజానగరం, గోకవరం, కపిలేశ్వరపురం మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపును రాజానగరంలోని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్, సైన్స్ బ్లాక్‌లలో ప్రత్యేక కౌంటింగ్ గదులను కేటాయించారు. అదేవిధంగా కొవ్వూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం, తాళ్లపూడి, చాగల్లు, కొవ్వూరు, ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు మండలాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపును నిడదవోలులోని ఎస్.వి.డి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కొవ్వూరులోని దీప్తి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో నిర్వహించనున్నారు. ఆయా మండలాలకు కేటాయించిన కౌంటింగ్ కేంద్రాల్లో ప్రత్యేక స్ట్రాంగ్ రూమ్‌లు, లెక్కింపు గదులు, టేబుళ్లను సిద్ధం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను మండలాల వారీగా ముందుగానే నిర్దేశించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను విజయవంతం చేసే క్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎం. గౌతమి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, ఆర్డీవో కె. ఆనందరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం. రాజు, డివిజనల్ అభివృద్ధి అధికారులు పి. వీణాదేవి, కె. శ్రీనివాసరావుతో పాటు నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కౌంటింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి కావడంతో నవంబర్ 7న వెలువడనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలపై అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల్లో ఆసక్తి నెలకొంది.



శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం విద్యార్థులు ఉద్యమించాలి





హన్మకొండలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విప్లవ విద్యార్థి అమరవీరుల స్మారక సభ

హన్మకొండ, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)

శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపనే లక్ష్యంగా నేటి విద్యార్థులు ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం హన్మకొండలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో పి. అనూష అధ్యక్షతన విప్లవ విద్యార్థి అమరవీరుల స్మారక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమాల్లో అమరులైన విప్లవ విద్యార్థి నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి. నరసింహారావు, బోయినపల్లి అజయ్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో విద్యార్థుల హక్కుల సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించి అమరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, దుస్సా చేరాలు, సాంబయ్య, రంగవల్లి, మారోజు వీరన్న వంటి విద్యార్థి ఉద్యమ నాయకుల త్యాగాలను స్మరించుకున్నారు. వారు ఆశయ సాధన కోసం నేటి విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్నాయని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని కాషాయీకరణ చేస్తూ కుల, మత విద్వేషాలను ప్రోత్సహించే చర్యలకు పాల్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థికి ఉచితంగా నాణ్యమైన, సమాన విద్య అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పేర్కొంటూ ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు కుల, మత, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని సమానత్వ విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు వంశీ, పవన్, అక్షర, స్వాతి, వీరేష్, సాగర్, అనిల్, యాకూబ్ పాషా, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ ఫైనల్‌లో వాగ్దేవి కళాశాల జట్టు ఘన విజయం

రన్నరప్‌గా కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల..

10 జట్ల మధ్య హోరాహోరీ పోటీ

కేయూ క్యాంపస్ । నవంబర్ 6 । జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో నిర్వహించిన అంతర్‌కళాశాల పురుషుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల జట్టు విజేతగా నిలిచింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో కాకతీయ విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. విజేత, రన్నరప్ జట్లకు కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, క్రమశిక్షణ, సామాజిక నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భారత క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై రాణించి ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కాకతీయ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ టి. శాస్త్రి మాట్లాడుతూ క్రీడాకారులు విశ్వవిద్యాలయానికి పతకాలు సాధించి జాతీయ స్థాయిలో కాకతీయ విశ్వవిద్యాలయ కీర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10 కళాశాలల జట్లు పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతో వరంగల్ జోన్ క్రికెట్ జట్టును ఎంపిక చేయనున్నారు. ఈ జట్టు ఈ నెలాఖరులో జరగనున్న అంతర్‌జోనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఖమ్మం, ఆదిలాబాద్ జట్లతో తలపడనుంది. ఈ విషయాన్ని



టోర్నమెంట్ కమ్ సెలక్షన్ ఇన్‌చార్జి డాక్టర్ కుమార్ వెల్లడించారు. కార్యక్రమంలో సెలెక్టర్లు మట్టెడ కుమార్, అఫ్జల్ అస్లాం, క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు ఉదయభాను రావు, పీడీలు ఏటీబీటీ ప్రసాద్, వాగ్దేవి కళాశాల పీడీలు మధు కిషన్, అంబాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వాలీబాల్ క్రీడాకారుడికి తోటి క్రీడాకారుల అండ.. రూ.55 వేల ఆర్థిక సాయం అందజేత

కష్టకాలంలో సహచరుడికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు, క్రీడాకారులు



హసన్‌పర్తి, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)

ఆపదలో ఉన్న తోటి క్రీడాకారుడికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు హసన్‌పర్తి మండలానికి చెందిన వాలీబాల్ క్రీడాకారులు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు మేకల బాలయ్య (బాలు) పరిస్థితిని తెలుసుకున్న ఆయన చిన్ననాటి స్నేహితులు, తోటి క్రీడాకారులు స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు. తమ గురువు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ తిరునగిరి నరసింహం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి శుక్రవారం రూ.55 వేల నగదును బాలయ్యకు అందజేశారు. వాలీబాల్ క్రీడలో ఎంతోకాలంగా సహచరులతో కలిసి కొనసాగిన బాలయ్య అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న తోటి క్రీడాకారులు ఆయనకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో తమ గురువు తిరునగిరి నరసింహం ద్వారా స్నేహితులు, క్రీడాకారులు, పరిచయస్తుల నుంచి ఆర్థిక సహాయం సేకరించారు. సేకరించిన మొత్తాన్ని శుక్రవారం నరసింహం సార్ చేతుల మీదుగా బాలయ్యకు అందజేశారు. ఈ మొత్తాన్ని వైద్య చికిత్సలు, ఇతర ఆరోగ్య సంబంధిత ఖర్చుల కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తిరునగిరి నరసింహం బాలయ్య ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. బాలయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా క్రీడాకారుల మధ్య ఉండే స్నేహం, ఆప్యాయత, ఆత్మీయత ఎప్పటికీ నిలిచిపోతాయని ఈ సహాయం మరోసారి నిరూపించిందన్నారు. క్రీడా ప్రస్థానంలో కలిసి ప్రయాణించిన సహచరుడు అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో అతనికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. బాలయ్య ఆరోగ్య పరిస్థితి మెరుగుపడి సాధారణ జీవితం గడిపేలా ఆయన చిన్ననాటి స్నేహితులు, తోటి క్రీడాకారులు, గ్రామ ప్రజలు, దాతలు ముందుకు వచ్చి తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించాలని నరసింహం విజ్ఞప్తి చేశారు. సమాజంలో ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం ద్వారా వారికి మనోధైర్యాన్ని అందించడంతో పాటు మానవతా విలువలను కాపాడినవారమవుతామని తెలిపారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న తమ సహచరుడికి రూ.55 వేల ఆర్థిక సహాయం అందించడం పట్ల స్థానికులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జన్ను ఆరోగ్యం, వల్లాల రమేష్, పెద్దమ్మ నరసింహారాములు, బయ్యా సదానందం, తాళ్లపెల్లి రాముడు, మానుపాటి అంజయ్య, వెలిసోజు బ్రహ్మచారి, మేకల చెన్నయ్య, చాతల్ల సదానందం, మాటేటి కుమారస్వామి, దాడి సుధాకర్, ఉచిత సుధాకర్, ఎలుకరాజు సదానందం, మట్టేడ యుగంధర్, మేకల రవీందర్, నాగమల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వీడని ముంపు.. బ్యాక్‌వాటర్‌తో బిచ్‌రోడ్డు గృహకల్ప బాధితుల అవస్థలు





నాలుగు రోజులుగా జలదిగ్బంధంలో 500 కుటుంబాలు..

పట్టించుకోని అధికార యంత్రాంగం?

ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన పౌర సంక్షేమ సంఘం.. తక్షణ సహాయం అందించాలని డిమాండ్

కాకినాడ । నవంబర్ 6 । జై భీమ్ న్యూస్

కాకినాడ నగరంలో ముంపు సమస్య బాధితులను వీడటం లేదు. బీచ్‌రోడ్డులోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో బ్యాక్‌వాటర్ కారణంగా సుమారు 500 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నాలుగు రోజులుగా ఇళ్ల చుట్టూ మురుగునీరు నిలిచిపోవడంతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు. భారీ మోటార్ల ద్వారా నీటిని బయటకు తోడించే చర్యలు చేపట్టకపోవడంపై పౌర సంక్షేమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. తీర ప్రాంతంలోని పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థ రసాయన జలాలు, అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ ముంపు సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయని సంఘం ప్రతినిధులు ఆరోపించారు. నాచు పట్టిన రసాయన మురుగునీరు ఇళ్లలోకి చేరుతుండటంతో పాములు ఇళ్లలోకి చొరబడుతున్నాయని, దుర్వాసనతో ప్రజలు భయాందోళనల మధ్య జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జేసీబీతో పనులు చేపట్టడం మినహా భారీ మోటార్లతో నీటిని తొలగించే చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు కేవలం బ్లీచింగ్ పౌడర్ చల్లి ఫొటోలు తీసుకెళ్లారే తప్ప, ముంపులో చిక్కుకున్న కుటుంబాలకు కనీసం ఆహార పొట్లాలు, తాగునీటి ప్యాకెట్లు కూడా అందించలేదని పౌర సంక్షేమ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ.. ఎన్ఎఫ్‌సీఎల్ వైపు ఉన్న పరిశ్రమల నుంచి వచ్చే ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, వర్షాకాలానికి ముందస్తుగా మురుగు కాలువల్లో పేరుకుపోయిన తుప్పలు, పూడిక తొలగించి శుభ్రపరిచే చర్యలు చేపట్టకపోవడంతో మురుగునీరు వెనక్కి ఎగదన్ని ప్రాంతం జలదిగ్బంధంలో చిక్కుకుందని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలను గుర్తించాలని, తుఫాన్ సహాయక ఆర్థిక సాయం, రేషన్ సరుకులు, బియ్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ముంపు నీటిని యుద్ధప్రాతిపదికన తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పౌర సంక్షేమ సంఘం కోరింది.

విద్యార్థుల ఆప్యాయతకు పోలీస్ కమిషనర్ ఫిదా

సీపీ ఎన్. శ్వేతకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులు



హనుమకొండ । నవంబర్ 6 । జై భీమ్ న్యూస్

దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక విద్యార్థులు తమ ఆప్యాయతను చాటుకున్నారు. హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన 15 మంది ప్రత్యేక విద్యార్థులు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రం వ్యవస్థాపకురాలు రామలీల, ఈసీ సభ్యుడు కల్యాణ్‌తో కలిసి పోలీస్ కమిషనరేట్‌కు చేరుకున్న విద్యార్థులు తమ స్వహస్తాలతో ఎంతో అందంగా తయారుచేసిన మట్టి ప్రమిదలను సీపీకి బహూకరించారు. చిన్నారుల ఆప్యాయతకు ముగ్ధులైన సీపీ వారి సృజనాత్మకతను, ప్రతిభను అభినందించారు. అనంతరం విద్యార్థులతో కొద్దిసేపు ఆప్యాయంగా ముచ్చటించిన సీపీ వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేసి వారితో ఆనందాన్ని పంచుకున్నారు. ప్రత్యేక విద్యార్థులు స్వయంగా తయారుచేసిన ప్రమిదలు అందించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ రమేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలు- 2027కు భారీ ఏర్పాట్లు..

నాలుగు రోజులుగా జలదిగ్బంధంలో 500 కుటుంబాలు..

పట్టించుకోని అధికార యంత్రాంగం?

ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన పౌర సంక్షేమ సంఘం.. తక్షణ సహాయం అందించాలని డిమాండ్

కాకినాడ । నవంబర్ 6 । జై భీమ్ న్యూస్

కాకినాడ నగరంలో ముంపు సమస్య బాధితులను వీడటం లేదు. బీచ్‌రోడ్డులోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో బ్యాక్‌వాటర్ కారణంగా సుమారు 500 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నాలుగు రోజులుగా ఇళ్ల చుట్టూ మురుగునీరు నిలిచిపోవడంతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు. భారీ మోటార్ల ద్వారా నీటిని బయటకు తోడించే చర్యలు చేపట్టకపోవడంపై పౌర సంక్షేమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. తీర ప్రాంతంలోని పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థ రసాయన జలాలు, అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ ముంపు సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయని సంఘం ప్రతినిధులు ఆరోపించారు. నాచు పట్టిన రసాయన మురుగునీరు ఇళ్లలోకి చేరుతుండటంతో పాములు ఇళ్లలోకి చొరబడుతున్నాయని, దుర్వాసనతో ప్రజలు భయాందోళనల మధ్య జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జేసీబీతో పనులు చేపట్టడం మినహా భారీ మోటార్లతో నీటిని తొలగించే చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు కేవలం బ్లీచింగ్ పౌడర్ చల్లి ఫొటోలు తీసుకెళ్లారే తప్ప, ముంపులో చిక్కుకున్న కుటుంబాలకు కనీసం ఆహార పొట్లాలు, తాగునీటి ప్యాకెట్లు కూడా అందించలేదని పౌర సంక్షేమ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ.. ఎన్ఎఫ్‌సీఎల్ వైపు ఉన్న పరిశ్రమల నుంచి వచ్చే ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, వర్షాకాలానికి ముందస్తుగా మురుగు కాలువల్లో పేరుకుపోయిన తుప్పలు, పూడిక తొలగించి శుభ్రపరిచే చర్యలు చేపట్టకపోవడంతో మురుగునీరు వెనక్కి ఎగదన్ని ప్రాంతం జలదిగ్బంధంలో చిక్కుకుందని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలను గుర్తించాలని, తుఫాన్ సహాయక ఆర్థిక సాయం, రేషన్ సరుకులు, బియ్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ముంపు నీటిని యుద్ధప్రాతిపదికన తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పౌర సంక్షేమ సంఘం కోరింది.



జై భీమ్ తెలుగు దినపత్రిక
సమస్యలపై సమరంగా
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు తప్పవు

విద్యార్థుల భద్రతలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదు..
వరంగల్ సీపీ ఎన్. శ్వేత హెచ్చరిక
డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 14 మంది డ్రైవర్లు పట్టుబాటు..
మద్యం మత్తులో స్కూల్ బస్సు నడిపిన డ్రైవర్‌కు ఐదు రోజుల జైలు శిక్ష

వరంగల్ । నవంబర్ 6 । జై భీమ్ న్యూస్

విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యాలు, స్కూల్ బస్సులు, వ్యాన్లు నడిపే డ్రైవర్లు ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ హెచ్చరించారు. విధి నిర్వహణలో మద్యం సేవించి వాహనాలు నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు.స్కూల్ యాజమాన్యాలు తప్పనిసరిగా బ్రీత్ అనలైజర్ పరికరాలను అందుబాటులో ఉంచుకుని, ప్రతిరోజూ విధులకు హాజరయ్యే డ్రైవర్లకు మద్యం పరీక్షలు నిర్వహించాలని సీపీ సూచించారు. పరీక్షల్లో మద్యం సేవించలేదని నిర్ధారించిన తర్వాతే బస్సులు, వ్యాన్లు నడిపేందుకు అనుమతించాలని ఆదేశించారు. డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, అర్హతలు, వాహనాల ఫిట్‌నెస్‌పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 14 మంది డ్రైవర్లు పట్టుబాటు

పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభువు ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీసులు గురువారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 14 మంది డ్రైవర్లు పట్టుబడ్డారు. వీరిలో ఒకరు అధిక మోతాదులో మద్యం సేవించి ప్రైవేట్ పాఠశాల బస్సు నడుపుతూ పట్టుబడ్డాడు. అతడిని కోర్టులో హాజరుపరచగా, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి రాజశేఖర్ రెడ్డి ఐదు రోజుల జైలు శిక్ష విధించారు. దీంతో అతడిని పరకాల సబ్‌జైలుకు తరలించారు. మిగిలిన వారికి జరిమానాలు విధించారు.



మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపైనా చర్యలు

అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఆరుగురు మైనర్లను జువైనల్ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి ఎం.డి. ఫారియా వారిని ఒకరోజు జువైనల్ హోంకు పంపించాలని ఆదేశించారు.మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులు, వాహన యజమానులపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి డ్రైవింగ్ లైసెన్సుల రద్దుకు చర్యలు చేపడతామని తెలిపారు.విద్యార్థుల ప్రాణాల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, డ్రైవర్ల నిర్లక్ష్యం లేదా పాఠశాల యాజమాన్యాల బాధ్యతారాహిత్యం వల్ల ప్రమాదాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని సీపీ ఎన్. శ్వేత స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు నడిపేందుకు అనుమతించే తల్లిదండ్రులు సైతం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఆటో డ్రైవర్‌పై హత్యాయత్నం కేసు నమోదు..

నిందితుల కోసం గాలింపు ముమ్మరం
భూ వివాదాల నేపథ్యంలో రాళ్లతో దాడి.. రైల్వే ట్రాక్‌పై పడేసేందుకు యత్నం -- ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్

హసన్‌పర్తి, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)

పాత భూ వివాదాల నేపథ్యంలో ఓ ఆటో డ్రైవర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన హసన్‌పర్తి మండల పరిధిలో కలకలం రేపింది. సీతంపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గిన్నారపు రవీందర్ (52)పై ఆరుగురు వ్యక్తులు పథకం ప్రకారం దాడి చేసినట్లు బాధితుడు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు వివరాల ప్రకారం.. ఈ నెల 5వ తేదీ సాయంత్రం సుమారు 6.20 గంటల సమయంలో రవీందర్ తన ఆటోను సీతాంపేట ఆటో స్టాండ్‌లో నిలిపి ఉంచాడు. అదే సమయంలో ఓ అపరిచిత వ్యక్తి వచ్చి బాలాజీ మిల్లు వరకు ఆటోను మాట్లాడుకున్నాడు. అక్కడికి చేరుకున్న అనంతరం తన స్నేహితులు రింగ్ రోడ్డు బ్రిడ్జి వద్ద ఉన్నారని చెప్పి ఆటోను అటువైపు తీసుకెళ్లాలని కోరాడు. అతడి మాటలను నమ్మిన రవీందర్ ఆటోను యెల్లాపూర్--జాతీయ రహదారి రైల్వే గేటు సమీపానికి తీసుకెళ్లాడు. అక్కడికి చేరుకోగానే సదరు వ్యక్తి ఒక్కసారిగా రవీందర్‌పై పిడిగుద్దులతో దాడికి దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పటికే అక్కడ మాటువేసి ఉన్న మరో ఐదుగురు వ్యక్తులు కూడా వచ్చి దుర్భాషలాడుతూ రాళ్లతో దాడి చేసినట్లు బాధితుడు ఆరోపించాడు. ఈ క్రమంలో తలపై రాయి బలంగా తగలడంతో నోటి నుంచి రక్తస్రావమైందని తెలిపాడు. అంతేకాకుండా అక్కడ ఉన్న మరో వ్యక్తి తనను పట్టుకుని రైల్వే ట్రాక్‌పై పడేయాలని మిగతా వారిని ప్రేరేపించినట్లు ఫిర్యాదులో వివరించాడు. దాడి నుంచి తప్పించుకునేందుకు రవీందర్ పరుగులు తీయగా, నిందితులు వెనుక నుంచి రాళ్లతో దాడి చేయడంతో నడుము, కంటి ప్రాంతాల్లో గాయాలయ్యాయని పేర్కొన్నాడు. ప్రాణభయంతో చీకట్లో సమీపంలోని పొలాల్లోకి పరుగెత్తి వారి నుంచి తప్పించుకున్నట్లు తెలిపాడు. గత కొన్నేళ్లుగా గిన్నారపు సదానందం, గిన్నారపు రాజు, జగిన్నారపు కొర్నెల్‌లతో తనకు భూ వివాదాలు కొనసాగుతున్నాయని, ఈ వివాదాలకు సంబంధించిన కేసులు గౌరవ న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నాయని రవీందర్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. పాత భూ వివాదాల కక్షతోనే కొందరు వ్యక్తులను పురమాయించి తనపై దాడి చేయించినట్లు అనుమానం వ్యక్తం చేశాడు. తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు చర్యలు చేపట్టినట్లు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు. ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని, నిందితులను గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఇన్‌స్పెక్టర్ స్పష్టం చేశారు.

వీడని ముంపు.. బ్యాక్‌వాటర్‌తో బీచ్ రోడ్ రాజీవ్ గృహకల్ప వాసుల అవస్థలు



కాకినాడ, నవంబర్ 6(జై భీమ్ న్యూస్)

కాకినాడ నగరంలో ముంపు సమస్య ప్రజలను ఇంకా వెంటాడుతూనే ఉంది. బీచ్ రోడ్డులోని రాజీవ్ గృహకల్ప ప్రాంతం బ్యాక్‌వాటర్ ప్రభావంతో జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో సుమారు 500 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నాలుగు రోజులుగా ఇళ్ల చుట్టూ మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ముంపు నీటిని తొలగించేందుకు భారీ మోటార్లు ఏర్పాటు చేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని పౌర సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పౌర సంక్షేమ సంఘం ప్రతినిధులు శుక్రవారం ముంపు ప్రాంతాన్ని సందర్శించి బాధిత కుటుంబాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తీర ప్రాంతంలోని పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థ రసాయన జలాలు, సరైన మురుగునీటి పారుదల వ్యవస్థ లేకపోవడం, ప్రధాన కాలువల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల ముంపు సమస్య తీవ్రరూపం దాల్చిందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్ఎఫ్‌సీఎల్ వైపు ఉన్న ప్రధాన మురుగునీటి కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, కాలువల్లో పూడిక, తుప్పలు పేరుకుపోవడంతో వర్షపు నీరు, మురుగునీరు బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. బ్యాక్‌వాటర్ ప్రభావంతో నీరు తిరిగి నివాస ప్రాంతాల్లోకి చేరి జలదిగ్బంధానికి కారణమవుతోందని వివరించారు. నిలిచిపోయిన రసాయన వ్యర్థాలతో కూడిన మురుగునీటిపై నాచు పేరుకుపోవడం, తీవ్ర దుర్వాసన వెదజల్లడం, ఇళ్లలోకి పాములు చొరబడుతుండటంతో ప్రజలు భయాందోళనల మధ్య జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముంపు సమస్య పరిష్కారానికి జేసీబీలతో కొన్ని పనులు చేపట్టినప్పటికీ, భారీ మోటార్లను ఏర్పాటు చేసి నీటిని బయటకు తోడించే చర్యలు చేపట్టకపోవడం వల్ల నాలుగు రోజులుగా బాధిత కుటుంబాలు నరకయాతన అనుభవిస్తున్నాయని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. అధికారులు కేవలం ముగ్గ జల్లించి, ఫొటోలు తీసుకుని వెళ్లడం మినహా బాధితులకు ఎలాంటి సహాయక చర్యలు అందించలేదని ఆరోపించింది. కనీసం ఆహార పొట్లాలు, తాగునీటి ప్యాకెట్లు కూడా పంపిణీ చేయకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ ఎన్ఎఫ్‌సీఎల్ వైపు ఉన్న ప్రధాన మురుగునీటి కాలువల వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని కోరారు. వర్షాకాలానికి ముందే కాలువల్లో పేరుకుపోయిన పూడిక, తుప్పలను తొలగించి నీరు సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, సరైన నిర్వహణ లేకపోవడం వల్ల ప్రజలు ముంపు సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం నిలిచిపోయిన నీటిని భారీ మోటార్ల ద్వారా యుద్ధప్రాతిపదికన తొలగించి బాధితులకు తక్షణ ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. జలదిగ్బంధంలో చిక్కుకున్న సుమారు 500 కుటుంబాలను అధికారులు వెంటనే గుర్తించి వారికి అవసరమైన ఆహార పొట్లాలు, తాగునీరు, నిత్యావసర సరుకులు అందించాలని విజ్ఞప్తి చేశారు. తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించడంతో పాటు రేషన్ సరుకులు, బియ్యం అందించి ఆదుకోవాలని కోరారు. ముంపు ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత మురుగునీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయాలని దూసర్లపూడి రమణరాజు అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

కొండపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

హన్మకొండ, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)

హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కొండపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి వాటి నిర్వహణ తీరును సమీక్షించారు. అనంతరం ఫార్మసీ స్టోర్‌ను సందర్శించి మందుల నిల్వలు, మందుల పంపిణీ రికార్డులు, ఔషధాల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మందుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై డీఎంహెచ్ఓ సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్య సేవలు, సాధారణ టీకాల కార్యక్రమం, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్, జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం, టీబీ ముక్త్ భారత్, హెచ్‌ఐవీ, ఎయిడ్స్ నివారణ కార్యక్రమాలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా, సమర్థవంతంగా అమలు చేయాలని వైద్యాధికారి, సిబ్బందికి ఆదేశించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రాధాన్యంగా తీసుకోవాలని పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య స్పష్టం చేశారు.



కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర టెండర్లలో భారీ ఆదాయం.. పలు హక్కులు దక్కించుకున్న స్థానికులు

ఆలయ కార్యనిర్వహణ అధికారి పి. కిషన్ రావు

భీమదేవరపల్లి, నవంబర్ 6(జై భీమ్ న్యూస్)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో 2027 సంవత్సరం జాతర నిర్వహణకు సంబంధించి వివిధ హక్కుల కేటాయింపునకు టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించారు. పరిశీలకురాలు శ్రీమతి నందనం కవిత ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలం ప్రక్రియలో పలువురు స్థానికులు వివిధ హక్కులను దక్కించుకున్నారు. ఈ వేలంలో కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయించే హక్కును కొత్తకొండ గ్రామానికి చెందిన కొక్కర కొండ రాజు రూ.14 లక్షల 61 వేలతో దక్కించుకున్నారు. గుమ్మడికాయలు, కోరమీసాలు విక్రయించే హక్కును అదే గ్రామానికి చెందిన చెంగల కొమురయ్య రూ.10 లక్షల 47 వేలతో సొంతం చేసుకున్నారు. తలనీలాలు సేకరించే హక్కును కొత్తకొండకు చెందిన కొలిపాక కొమురయ్య రూ.17,500కు దక్కించుకున్నారు. అదేవిధంగా జాతర సందర్భంగా టెంట్ హౌస్ సామగ్రి సరఫరా చేసే హక్కును బుర్ర సమ్మయ్య రూ.1,35,000కు పొందారు. పందిళ్లలో తడకలు ఏర్పాటు చేసే హక్కును హుస్నాబాద్‌కు చెందిన ములంగూరి చందు రూ.90వేలకు దక్కించుకున్నారు. లైటింగ్, డెకరేషన్ పనుల హక్కును కొత్తగట్టుకు చెందిన ఉమ్మెత్త నిరంజన్ రెడ్డి రూ.1లక్ష 90వేలకు సొంతం చేసుకున్నారు. మిగిలిన టెండర్లను ఈ నెల 16వ తేదీ సోమవారం నిర్వహించేందుకు వాయిదా వేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి పి. కిషన్ రావు తెలిపారు. జాతర నిర్వహణకు సంబంధించి టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రక్రియను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, భక్తులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌లను ప్రారంభించిన తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్

హైదరాబాద్, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్)

హైదరాబాద్‌లోని ఆర్‌బీఆర్ఆర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ (టీజీపీఏ)లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న పీఎం శ్రీ పాఠశాలల రాష్ట్రస్థాయి బాలబాలికల కబడ్డీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విద్యార్థుల జట్లు ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించాయి. వివిధ దశల్లో ఉత్కంఠభరితంగా సాగిన పోటీల అనంతరం ఫైనల్‌కు చేరుకున్న బాలుర, బాలికల జట్ల మధ్య తుది పోటీలను తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐపీఎస్, విశ్వంభర గ్రౌండ్‌లో టాస్ వేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్త్ స్వయంగా కబడ్డీ మైదానంలోకి దిగి క్రీడాకారులతో కలిసి ఆటలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడుతూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఆమె క్రీడాకారులతో కలిసిపోయి ఆటలో పాల్గొనడం విద్యార్థులను ఆశ్చర్యపరచడంతో పాటు మరింత ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం పెంపొందించుకోవడంతో పాటు క్రమశిక్షణ, జట్టుస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం అలవడతాయని వివరించారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం విద్యార్థుల్లో పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ తమ ప్రతిభను వెలికితీసుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారుల మధ్య స్నేహభావం, ఐక్యత, పరస్పర పరిచయాలను పెంచేందుకు దోహదపడుతున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్‌తో పాటు డిప్యూటీ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, ఏడీ (వర్క్స్) వేముల శ్రీనివాసరావు, పోటీల నిర్వాహకులు, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేని వారికి మరో అవకాశం..

నవంబర్ 21లోగా దరఖాస్తు చేసుకోవాలి

హన్మకొండ, నవంబర్ 6(జై భీమ్ న్యూస్)

హనుమకొండ జిల్లా పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేకుండా గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన, నకిలీ ఓటర్ల విభాగంలో నమోదైన వారికి తమ పేర్లను తుది ఓటర్ల జాబితాలో చేర్చుకునేందుకు మరో అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఓటర్ల నుంచి దరఖాస్తుల స్వీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారుల స్థాయిలో విచారణలతో సహా అన్ని కార్యక్రమాలను నవంబర్ 21, 2026వ తేదీలోగా పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహించే పరిశీలన ఆధారంగా అర్హత కలిగిన ఓటర్ల వివరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఇప్పటికే ఉన్న చిరునామాలోనే నివసిస్తున్న ఓటర్లు అనుబంధం-ఎ, అనుబంధం-బి దరఖాస్తులను పూర్తి చేసి సంబంధిత ఎన్నికల నమోదు అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా బూత్ స్థాయి అధికారులకు అందజేయాలి. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని మరో ప్రాంతానికి నివాసం మార్చుకున్న ఓటర్లు ఎనిమిదో నంబరు దరఖాస్తు సమర్పించాల్సిన అవసరం లేకుండా, కొత్త చిరునామాకు సంబంధించిన ఆధారాలతో అనుబంధం-ఎ, అనుబంధం-సి దరఖాస్తులను సమర్పించవచ్చని అధికారులు తెలిపారు. అదేవిధంగా ఓటర్లు ఎన్నికల సంఘం అందుబాటులోకి తెచ్చిన ఈసీఐనెట్ యాప్ లేదా భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఎలక్ట్రానిక్ సంతకం ఉపయోగించి ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తులపై సంబంధిత అధికారులు విచారణ జరిపి అర్హతను నిర్ధారించిన అనంతరం ఆమోదం పొందిన ఓటర్లకు గతంలో కేటాయించిన ఓటరు గుర్తింపు సంఖ్యనే తిరిగి కేటాయించి తుది ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కొత్త ఓటరు నమోదుకు ఆరో నంబరు దరఖాస్తు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా పరిధిలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో తప్పులులేని, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎన్నికల అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులైన ఓటర్లు నవంబర్ 21వ తేదీలోగా సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించి అవసరమైన దరఖాస్తులు, చిరునామా ఆధారాలు సమర్పించాలని, కల్పించిన ఈ ప్రత్యేక అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.



విలీన గ్రామాలకు ప్రాతినిధ్యం కల్పించకుండా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించడం సిగ్గుచేటు

68 డివిజన్లతో ఎన్నికలు నిర్వహించాలి.. హైకోర్టు నిర్ణయం అనంతరమే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన పౌర సంక్షేమ సంఘం



కాకినాడ, నవంబర్ 6(జై భీమ్ న్యూస్)

ఇప్పటికే కాకినాడ నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధం కావడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పౌర సంక్షేమ సంఘం తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసింది. విలీన గ్రామాలన్నింటినీ కలుపుకొని మొత్తం 68 డివిజన్లుగా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. గతంలోనే కాకినాడ కార్పొరేషన్ పరిధిలోకి విలీనమైన 42, 48 డివిజన్లకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు పరిష్కారమైనప్పటికీ, గవర్నర్ ఆర్డినెన్స్ ద్వారా పంచాయతీరాజ్ శాఖ పరిధి నుంచి వేరుచేయబడిన మరో ఆరు విలీన గ్రామాలను కలుపుకొని 68 డివిజన్లుగా ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లడం సరికాదని పేర్కొన్నారు. సంబంధిత కేసులు కొట్టివేయబడిన నేపథ్యంలో విలీన గ్రామాలను కార్పొరేషన్‌లో భాగంగా గుర్తించినప్పటికీ, 2026--31 పాలకవర్గంలో ఆయా గ్రామాల ప్రజలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి 68 డివిజన్లతో కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ వినతిపత్రం ప్రతిని మున్సిపల్ డైరెక్టరేట్‌కు కూడా ఈ-మెయిల్ ద్వారా పంపించారు. 42, 48 డివిజన్లతో ఎన్నికలు నిర్వహించేందుకు దాఖలైన కేసు తదుపరి విచారణ నవంబర్ 16న ఉన్నందున, హైకోర్టు నిర్ణయం వెలువడిన అనంతరమే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో లక్షకు పైగా జనాభా ఉన్న తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, రమణయ్యపేట, వాకలపూడి, వలసపాకల గ్రామాల ప్రజలకు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లేకుండా పోతోందని వారు పేర్కొన్నారు. ఇప్పుడు కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఓటు హక్కుతో పాటు ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం లేకుండా ఆయా గ్రామాల ప్రజలను ప్రజాస్వామ్య ప్రక్రియకు దూరం చేయడం తగదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విలీన గ్రామాలన్నింటినీ కలుపుకొని 68 డివిజన్లతో ఎన్నికలు నిర్వహించాలని, తద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పౌర సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం ప్రతినిధులు పెద్దింశెట్టి రామకృష్ణ, చింతపల్లి అజయ్ కుమార్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

కిట్స్ వరంగల్ ఆధ్వర్యంలో డైస్ కార్యక్రమం





హసన్‌పర్తి, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్) :

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, సమస్యల పరిష్కార సామర్థ్యాలు, వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యూ) ఆధ్వర్యంలో 'డైస్ -- స్కూల్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కిట్స్ వరంగల్‌కు చెందిన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సీ-ఐ2ఆర్ఈ), ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్యాంపేటలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయంలో విద్యార్థుల కోసం ఈ ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పీఎం శ్రీ పాఠశాలల కోసం ప్రవేశపెట్టిన స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఎస్ఐసీ), డెవలపింగ్ ఇన్నోవేషన్ కల్చర్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (డైస్) కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ ఐ2ఆర్ఈ అధిపతి ప్రొఫెసర్ కె. రాజనరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఆవిష్కరణలు, వ్యవస్థాపకతపై అవగాహన కల్పించడంతో పాటు వారిలో సృజనాత్మకత, నూతన ఆలోచనలు, సమస్యలను గుర్తించి పరిష్కరించే సామర్థ్యాలను పెంపొందించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు. పరస్పర చర్చలు, వివిధ కార్యకలాపాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను గుర్తించడం, వాటిని విభిన్న కోణాల్లో పరిశీలించడం, సరికొత్త ఆలోచనలతో ఆచరణాత్మక పరిష్కారాలను అన్వేషించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరచడం, సాధారణ ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం, వినూత్న పరిష్కారాలను రూపొందించడం వంటి అంశాల్లో విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం యువ విద్యార్థుల్లో ఉత్సుకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో ఆవిష్కర్తలుగా, నూతన ఆలోచనలకు రూపకర్తలుగా ఎదిగేందుకు ప్రేరణనిచ్చింది. కార్యక్రమంలో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్, ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్ కో-కోఆర్డినేటర్, ఈసీఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. రాజు రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, సెయిల్ బృందం అధ్యక్షుడు ఎం. రిత్విక్‌కేశ్, ప్రధాన కార్యదర్శి ఎ. రమ్యారెడ్డి, ఈవెంట్ మేనేజర్ ఆర్. సుధాంశు, స్టూడెంట్ కోఆర్డినేటర్ కె. స్ఫూర్తి, పీఆర్ఓ క్లబ్ ఈవెంట్ మేనేజర్ జోసెఫ్ రెడ్డి, పీఆర్ఓ సభ్యుడు పి. తరుణ్ తదితరులు పాల్గొన్నారు. పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, 100 మందికి పైగా విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

లక్డీకాపూల్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సజ్జనార్ క్షేత్రస్థాయి పరిశీలన.. వన్‌వే విధానంపై ప్రత్యేక దృష్టి

పోలీస్ కమిషనర్ సజ్జనార్



హైద్రాబాద్, నవంబర్ 6(జై భీమ్ న్యూస్)

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, వాహనాల రాకపోకలను మరింత సులభతరం చేసేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ శుక్రవారం లక్డీకాపూల్ పరిసర ప్రాంతాల్లో బైక్‌పై క్షేత్రస్థాయిలో పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ద్వారకా హోటల్, పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్, హెచ్‌డీఎఫ్‌సీ, ఇక్బాల్ మినార్, రవీంద్రభారతి, ఓల్డ్ కంట్రోల్ రూమ్ జంక్షన్ల వద్ద రహదారుల పరిస్థితి, వాహనాల రద్దీ తీవ్రత, ట్రాఫిక్ సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో తరచూ ఏర్పడుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను గుర్తించి, వాటి పరిష్కారానికి కొత్తగా వన్‌వే విధానాన్ని అమలు చేసే అవకాశాలను సమీక్షించారు. వన్‌వే విధానం అమలుపై త్వరలోనే జీహెచ్ఎంసీ, వాటర్‌బోర్డు, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు కమిషనర్ సజ్జనార్ వెల్లడించారు. తొలుత ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేసి, దాని ఫలితాలను పరిశీలించిన అనంతరం పూర్తిస్థాయి అమలుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇతర రద్దీ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం వన్‌వే విధానాల అమలును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిపుణుల సలహాలు, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణ మరింత మెరుగుపడేందుకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు వాహనదారులు, నగరవాసులు సహకరించాలని పోలీస్ కమిషనర్ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లలో ఇకపై ఇప్పపువ్వు టీ

ఆదివాసి మహిళలకు ఉపాధి అవకాశాలు

ములుగు, నవంబర్ 6(జై భీమ్ న్యూస్)



ఆదివాసి మహిళలు సేకరించే అటవీ సంపదకు అదనపు విలువ జోడించి, వాటి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లలో ఇప్పపువ్వు టీని అందుబాటులోకి తీసుకురావడంతోపాటు, ఆదివాసి మహిళలు తయారు చేస్తున్న సంప్రదాయ ఉత్పత్తులకు విస్తృతంగా విక్రయ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించారు. సొంతంగా ఇప్పపువ్వు టీ స్టాళు ఏర్పాటు చేసుకొని వ్యాపారం నిర్వహించాలనుకునే మహిళలకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండల సమాఖ్య కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్, బ్యాంకు లింకేజీ ద్వారా ఏర్పాటు చేసిన ఇప్పపువ్వు టీ స్టాల్లను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు స్థానికంగా లభించే ఇప్పపువ్వుతో తయారు చేస్తున్న వివిధ ఉత్పత్తులను పరిశీలించారు. వారు తయారు చేసిన ఇప్పపువ్వు టీని రుచి చూసి మహిళల కృషిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో విస్తారంగా లభించే ఇప్పపువ్వు కేవలం అటవీ ఉత్పత్తిగా మిగిలిపోకుండా, దానిని వివిధ రకాల ఉత్పత్తులుగా తయారు చేసి మార్కెట్లో విక్రయించడం ద్వారా మహిళలకు మెరుగైన ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. ఇప్పపువ్వుతో టీ, లడ్డూలు, పౌడర్ వంటి ఉత్పత్తులను తయారు చేసి విక్రయించడం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడంతోపాటు ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని పేర్కొన్నారు. అటవీ సంపదను సేకరించడం మాత్రమే కాకుండా, వాటికి అదనపు విలువ జోడించి నాణ్యమైన ఉత్పత్తులుగా రూపొందించే విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లలో ఇప్పపువ్వు టీని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆయా క్యాంటీన్లకు ఆదివాసి మహిళలు తయారు చేసే ఇప్పపువ్వు ఉత్పత్తులను సరఫరా చేసేలా అవసరమైన అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. దీనివల్ల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నిరంతర మార్కెటింగ్ సౌకర్యం లభించడంతోపాటు వారి ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు ప్రత్యేకంగా ఇప్పపువ్వు టీ స్టాళ్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు ప్రారంభించేందుకు కూడా ప్రభుత్వపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. సంప్రదాయంగా ఆదివాసి మహిళలకు ఉన్న అటవీ ఉత్పత్తుల సేకరణ, తయారీ నైపుణ్యాలను ఆధునిక మార్కెటింగ్ విధానాలతో అనుసంధానం చేయడం ద్వారా స్థిరమైన ఆదాయ మార్గాలను సృష్టించవచ్చని అన్నారు. ఇప్పపువ్వును పౌడర్‌గా తయారు చేసి టీ రూపంలో వినియోగిస్తున్న మహిళల ఆలోచన, కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆదివాసి మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి, సాధికారతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలకు, ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దీపావళి కానుకలతోనూ వాహన కాలుష్యం పెరుగుతోంది: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్) :

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీపావళి సందర్భంగా కానుకలు ఇచ్చిపుచ్చుకునే సంప్రదాయం కూడా వాహన కాలుష్యం పెరగడానికి ఒక కారణమవుతోందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. ఏటా కాలుష్య సమస్యను ఎదుర్కొంటున్న ఢిల్లీలో పరిస్థితులు మారాలంటే ప్రజల ఆలోచనా విధానం, జీవనశైలిలో మార్పు రావాలని సూచించారు. ముఖ్యంగా సంపన్నులు దీపావళి కానుకల సంప్రదాయాన్ని సామాజిక హోదా, ప్రతిష్ఠకు చిహ్నంగా మార్చేశారని వ్యాఖ్యానించారు. శుక్రవారం ఢిల్లీ కాలుష్యంపై జరిగిన విచారణ సందర్భంగా కానుకల పంపిణీతో వాహనాల రాకపోకలు పెరిగి కాలుష్యం అధికమవుతోందని పేర్కొన్నారు. మన అసలైన సంప్రదాయం ఏమిటో, ఎలాంటి పద్ధతులు పాటించాలో ప్రజలు గుర్తించాలని, దీపావళి కానుకల పంపిణీని తగ్గించడం కూడా కాలుష్య నియంత్రణకు అవసరమైన సాంస్కృతిక మార్పుల్లో భాగమని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఢిల్లీలో గాలి నాణ్యత మరింత దిగజారింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) గణాంకాల ప్రకారం శుక్రవారం నగర సగటు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 389గా నమోదైంది. పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 400 దాటింది. దీంతో గాలి నాణ్యత తీవ్ర కాలుష్య కేటగిరీకి చేరువైంది. నవంబర్ 8న దీపావళి జరగనున్న నేపథ్యంలో మార్కెట్లు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోతున్నాయి. పండుగ కానుకల కొనుగోళ్లు, పంపిణీతో వాహనాల రద్దీ పెరుగుతోందని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీలోకి వాహనాలు వస్తుండటంతో వాటి కాలుష్య ఉద్గారాలను పర్యవేక్షించడం కష్టమవుతోందని సీజేఐ పేర్కొన్నారు. ఒక వాహనం కేవలం రెండు గంటల పాటు నగరంలో తిరిగినా కాలుష్యానికి కారణమవుతుందని, వాహనాల సంఖ్యతో పాటు అవి రోడ్లపై ఎంతసేపు తిరుగుతున్నాయన్నది కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను కోర్టుకు వివరించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

చంద్రయాన్” సినిమా ట్రైలర్ రిలీజ్



రాజు వెడ్స్ రాంబాయి సూపర్ హిట్ తర్వాత నిర్మాత వేణు ఊడుగుల తన సమర్పణలో “చంద్రయాన్” టైటిల్ తో మరో ఇంట్రెస్టింగ్ మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ చిత్రంలో శివకుమార్ ధీకొండ, స్వప్న ప్రియదర్శిని, రవి శివతేజ, వంశీధర్, లోకేష్, బలగం సత్యనారాయణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని సింబ స్క్రీన్ స్టోరీస్ బ్యానర్ పై ప్రవీణ్ మొలక నిర్మిస్తున్నారు. శ్రీనాథ్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. హిలేరియస్ అడ్వెంచర్ స్టోరీతో తెరకెక్కిన “చంద్రయాన్” సినిమా ఈ నెల 13న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు “చంద్రయాన్” సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ ప్రపంచంలో కేవలం 5 దేశాలు మాత్రమే చంద్రుడి మీదకు తమ స్పేస్ క్రాఫ్ట్ లను పంపగలిగాయి. అలాంటి ప్రయత్నం మందమర్రి అనే చిన్న గ్రామంలో లెక్కలు, ఎక్కాలు రాని నలుగురు కుర్రాళ్లు చేస్తే ఎంత ఫన్నీగా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఆ హ్యూమర్ ను సిల్వర్ స్క్రీన్ మీద చూపించబోతోంది “చంద్రయాన్” మూవీ. ఆ ఫన్ కు చిన్న శాంపిల్ ఇచ్చింది ట్రైలర్. ”చంద్రయాన్” ట్రైలర్ ఎలా ఉందో చూస్తే – గూగుల్ సాయంతో రాకెట్ తయారుచేసి చంద్రుడి మీదకు వెళ్లేందుకు నలుగురు కుర్రాళ్లు ప్రయత్నాలు ప్రారంభిస్తారు. ఈ దెబ్బతో ఊరంతా తమ వైపు, ప్రపంచమంతా తమ ఊరి వైపు చూడాలనుకుంటారు. ఆ రాకెట్ లో ఇంధనం కోసం తవుడు, ఆ వాతావరణంలో బతుకుతుందో లేదో టెస్ట్ చేసేందుకు కోడిని అద్దెకు తీసుకొస్తారు. సైన్స్ కే ట్విస్టులు ఇచ్చే ఈ సైంటిస్టులు చేసే రాకెట్ ప్రయోగం ఊరికి కీడుగా గ్రామస్థులు భావిస్తారు. ఈ క్రమంలో ఊరిలో హత్య కేసు ఉదంతం వెలుగులోకి రావడం, బాబా భాస్కర్ క్యారెక్టర్ ను పరిచయం చేయడం క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. ఎవరూ తమ ప్రయత్నాన్ని నమ్మని, ప్రోత్సహించని పరిస్థితుల్లో తమకు దొరికిన వస్తువులతో ఈ నలుగురు కుర్రాళ్లు రాకెట్ ఎలా తయారుచేశారు? చంద్రయానం ఎలా చేశారు? అనే అంశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.నటీనటులు – శివకుమార్ ధీకొండ, స్వప్న ప్రియదర్శిని, రవి శివతేజ, వంశీధర్, లోకేష్, బలగం సత్యనారాయణ, తదితరులు.

ఛప్రి’ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్



‘మాంగళ్యం’, ‘పరాక్రమం’, ‘నిర్భంధం’ వంటి చిత్రాలతో తనలోని విలక్షన నటుడ్ని అందరికీ పరిచయం చేసుకున్నాడు సరోజ్ కుమార్. ఆయన నటన, మేకింగ్, టేకింగ్ అంటే ఓ వర్గానికి చెందిన ప్రేక్షకులకు ఎంతో ఇష్టం. ప్రస్తుతం సరోజ్ మరో వినూత్న కాన్సెప్ట్‌తో ఆడియెన్స్‌ని ఆకట్టుకునేందుకు రెడీ అయ్యారు. సరోజ్ ప్రధాన పాత్రల్లో రానున్న నూతన చిత్రం ‘ఛప్రి’. ఈ మూవీకి స్టోరీ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, లిరిక్స్, ఎడిటింగ్, మ్యూజిక్, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతల్ని సరోజ్ నిర్వర్తించారు. ఖాఐ మెయిన్ స్ట్రీమ్ బ్యానర్ మీద సరోజ్, ప్రమోద్ పడమటి, పృథ్వీ చౌహాన్ నిర్మించిన ఈ సినిమాలో సరోజ్‌తో పాటుగా ఐశ్వర్య బోరా, దివ్య జ్యోతి, శ్లోకా, ప్రవీన్, మోహన్ ఆర్య, జీవా బాలచందర్, ప్రియాంక సింగ్ తదితరులు కీలక పాత్రలను పోషించారు. స్లమ్‌లో ఉండే ఓ కుర్రాడు.. అతడి ప్రేమ ప్రయాణం.. ఆ జర్నీలో కొంత మంది డబ్బున్న వ్యక్తులు ఎదురు పడటం, వారి వల్ల అతని జీవితం తలకిందులు అవ్వడం అనే ఆసక్తికరమైన పాయింట్స్‌తో ‘ఛప్రి’ మూవీని తెరకెక్కించారు. ప్రేమ చుట్టూ తిరిగే ఈ కథలో చివరకు ఏం జరుగుతుంది? అనేది ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. అతని ప్రేమలో విజయం సాధిస్తాడా? లేదా? అన్నది ‘ఛప్రి’ మూల కథ. ఇక ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ని తాజాగా విడుదల చేశారు. ‘ఛప్రి’ ఫస్ట్ లుక్‌లో సరోజ్ చాలా కొత్తగా కనిపిస్తున్నారు. స్లమ్ కుర్రాడిలా రా అండ్ రస్టిక్‌గా కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌ని గమనిస్తుంటే ఫుల్ యాక్షన్ మోడ్‌లో హీరో కనిపిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన ఇతర వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు. తారాగణం: సరోజ్, ఐశ్వర్య బోరా, దివ్య జ్యోతి, శ్లోకా, ప్రవీణ్, మోహన్ ఆర్య, జీవా బాలచందర్, ప్రియాంక సింగ్ తదితరులు.

బల్దియా అధికారుల ఆస్తుల చిట్టా బయటపెట్టేది ఎవరు?

ప్రతి ఏటా ఆస్తుల వివరాలు సమర్పించాలన్న నిబంధనలు!

తెలంగాణ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్‌లోని రూల్ 9 అమలు చేస్తున్నారా?

కుటుంబ సభ్యులు, ఇతరుల పేర్లపై ఉన్న ఆస్తుల వివరాలు వెల్లడిస్తున్నారా?

ఆదాయానికి మించి ఆస్తులున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ ఎప్పుడు?

వేలాది భవన నిర్మాణాల్లో అక్రమం ఎన్ని ? సక్రమం ఎన్ని?

లేఅవుట్ల వ్యవహారాలపైనా ప్రత్యేక ఆడిట్ అవసరం!

వరంగల్, నవంబర్ 6 (జై భీమ్ న్యూస్):

ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ అధికారులే తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ ఆస్తులు కూడబెడుతున్నారనే ఆరోపణలు వస్తే ప్రభుత్వ యంత్రాంగం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ మహానగరపాలక సంస్థలో పనిచేస్తున్న కొందరు అధికారుల ఆస్తులు, ఆదాయ వనరులు, బినామీ పేర్లతో ఆస్తుల కొనుగోలు, నిర్మాణ అనుమతులు, లేఅవుట్ల వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించాలనే డిమాండ్లు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ ఉద్యోగంలో చేరినప్పుడు ఉన్న ఆస్తులు ఎంత? ప్రస్తుతం ఉన్న ఆస్తులు ఎంత? మధ్యలో కొనుగోలు చేసిన భూములు, ప్లాట్లు, ఇళ్లు, అపార్ట్‌మెంట్లు ఎన్ని? వాటిని కొనుగోలు చేయడానికి అవసరమైన ఆదాయం ఎక్కడి నుంచి వచ్చింది? కుటుంబ సభ్యులు, బంధువులు లేదా ఇతరుల పేర్లతో కొనుగోలు చేసిన ఆస్తులకు అసలు డబ్బులు చెల్లించిన వ్యక్తులెవరు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

ప్రతి సంవత్సరం ఆస్తుల ప్రకటనలు!

ప్రభుత్వ ఉద్యోగులు తమ ఆస్తుల వివరాలు ప్రభుత్వానికి తెలియజేయాలనే అంశానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (కండక్ట్) రూల్స్, 1964లో స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. ముఖ్యంగా లిరూల్ 9(7)లి ప్రకారం, నిబంధనల్లో పేర్కొన్న మినహాయింపులకు లోబడిన ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగంలో మొదటిసారి చేరినప్పుడు తమ స్థిర, చర ఆస్తుల వివరాలను నిర్దిష్ట నమూనాల్లో సమర్పించాలి. అనంతరం ప్రతి క్యాలెండర్ సంవత్సరం ముగిసిన తర్వాత జనవరి 15లోపు వార్షిక ఆస్తుల ప్రకటనలను సమర్పించాల్సి ఉంటుంది.ఈ ప్రకటనల్లో ఉద్యోగి సొంత పేరుతో ఉన్న ఆస్తులే కాకుండా కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్న ఆస్తులు, వారసత్వంగా వచ్చిన ఆస్తులు, కొనుగోలు చేసిన ఆస్తులు, లీజు లేదా తనఖా రూపంలో కలిగి ఉన్న ఆస్తుల వివరాలు కూడా నిబంధనల ప్రకారం పొందుపరచాలి.ఇక్కడ మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే ఆస్తులు కొనుగోలు చేసినప్పుడు లేదా విక్రయించినప్పుడు కూడా నిబంధనల ప్రకారం ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ఉంటుంది.అంటే ఆస్తుల ప్రకటన అనేది కేవలం ఉద్యోగంలో చేరినప్పుడు ఇచ్చే ఒక పత్రం మాత్రమే కాదు. ఉద్యోగి ఆస్తులపై నిరంతర పర్యవేక్షణకు ఉపయోగపడే వార్షిక ప్రక్రియ.

రూల్ 9(8).. ఎప్పుడైనా పూర్తి ఆస్తుల లెక్కలు అడిగే అధికారం!

తెలంగాణ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్‌లోని రూల్ 9(8) అత్యంత కీలకమైనది. ఈ నిబంధన ప్రకారం ప్రభుత్వం లేదా ప్రభుత్వం అధికారం కల్పించిన సంబంధిత అధికారులు ఎప్పుడైనా సాధారణ లేదా ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగిని తన ఆస్తుల పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించవచ్చు.అంతేకాకుండా ఆ ఆస్తులను ఏ విధంగా సంపాదించారు? వాటిని కొనుగోలు చేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? ఏ ఆదాయ వనరుల ద్వారా కొనుగోలు చేశారు? అనే వివరాలను కూడా కోరవచ్చు.అంటే ఒక ఉద్యోగి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే అనుమానం వచ్చినప్పుడు ఉన్నతాధికారులు కేవలం వార్షిక ప్రకటనలకే పరిమితం కాకుండా పూర్తి ఆస్తుల వివరాలు, వాటి కొనుగోలు మార్గాలు, నిధుల మూలాలను అడిగే అధికారం కలిగి ఉంటారు.మరి బల్దియాలోని అధికారుల ఆస్తులపై ఇలాంటి ప్రత్యేక సమీక్ష ఎప్పుడైనా జరిగిందా? ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఇప్పటివరకు ఆస్తుల పెరుగుదలపై పరిశీలన చేశారా? అనేది సమాధానం రావాల్సిన ప్రశ్న.

రూల్ 9(9), 9లోని ఇతర నిబంధనలు.. నగదు, ఆస్తులపై పర్యవేక్షణ!

తెలంగాణ సివిల్ సర్వీసెస్ కండక్ట్ రూల్స్‌లోని సంబంధిత నిబంధనలు ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక వ్యవహారాలపై నియంత్రణకు మార్గదర్శకంగా ఉంటాయి. ఉద్యోగి వద్ద ఉన్న నగదు వివరాలు, దాని మూలాలను వెల్లడించాలని ప్రభుత్వం లేదా అధీకృత అధికారులు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయగలిగే నిబంధనలు కూడా ఉన్నాయి.అయితే ఏ ఉపనిబంధన ఏ సందర్భంలో వర్తిస్తుందో సంబంధిత తాజా ప్రభుత్వ ఉత్తర్వులతో పరిశీలించాలి. ఆస్తుల ప్రకటనలతో పాటు ఉద్యోగుల ఆర్థిక లావాదేవీలపైనా పర్యవేక్షణ అవసరం.



ఆస్తుల కొనుగోలుకు ముందస్తు సమాచారం తప్పనిసరి!

రూల్ 9లోని ఆస్తుల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి తన పేరుతో లేదా కుటుంబ సభ్యుల పేర్లతో స్థిరాస్తులను కొనుగోలు చేయడం, విక్రయించడం వంటి లావాదేవీలకు సంబంధిత అధికారికి ముందస్తు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. కొన్ని ప్రత్యేక లావాదేవీలకు ముందస్తు అనుమతి కూడా అవసరం.అలాగే నిర్దిష్ట విలువకు మించిన చరాస్తుల కొనుగోలు, విక్రయాలపై కూడా నిబంధనల ప్రకారం సమాచారం సమర్పించాలి.మరి బల్దియాలో పనిచేస్తున్న అధికారులు గత సంవత్సరాల్లో ఎన్ని ప్లాట్లు కొనుగోలు చేశారు? ఎన్ని ఇళ్లు నిర్మించారు? ఎన్ని వ్యవసాయ భూములు కొనుగోలు చేశారు? ఎన్ని అపార్ట్‌మెంట్లలో పెట్టుబడులు పెట్టారు? వాటికి సంబంధించిన సమాచారం సంబంధిత అధికారులకు అందించారా? అనే అంశాలపై పరిశీలన జరగాలి.

బినామీ పేర్లతో ఆస్తులుంటే విచారణ పరిధి ఎంతవరకు?

ఒక అధికారి తన పేరుతో ఆస్తులు కొనుగోలు చేయకుండా కుటుంబ సభ్యులు, బంధువులు లేదా ఇతరుల పేర్లతో ఆస్తులు సమకూర్చుకున్నారనే ఆరోపణలు వస్తే కేవలం రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించడం సరిపోదు.ఆస్తి కొనుగోలుకు డబ్బులు ఎవరు చెల్లించారు? బ్యాంకు లావాదేవీలు ఎవరికి సంబంధించినవి? కొనుగోలు చేసిన వ్యక్తి ఆదాయ వనరులు ఏమిటి? ఆ అధికారికి సంబంధిత ఆస్తితో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉందా? అనే అంశాలను పరిశీలించాలి.నిబంధనల ప్రకారం ఇతరుల పేర్లతో ఉన్న ఆస్తుల వివరాలు కూడా సంబంధిత ప్రకటనల్లో వెల్లడించాల్సిన సందర్భాలు ఉన్నాయి. అయితే ప్రతి బంధువు పేరుతో ఉన్న ఆస్తినీ ఆటోమేటిక్‌గా అధికారికి చెందినదిగా భావించలేం. దాని వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీలు, వాస్తవ యాజమాన్యం, ఆధారాలను పరిశీలించాల్సి ఉంటుంది.

ఆదాయానికి మించి ఆస్తులుంటే ఏసీబీ విచారణకు అవకాశం!

అవినీతి నిరోధక చట్టం, 1988లోని సెక్షన్ 13(1)(బి) ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి తనకు తెలిసిన చట్టబద్ధమైన ఆదాయ వనరులతో పోలిస్తే అసమానంగా అధిక ఆస్తులు కలిగి ఉండి, వాటికి సంతృప్తికరమైన వివరణ ఇవ్వలేని పరిస్థితుల్లో నేరపూరిత దుష్ప్రవర్తనకు సంబంధించిన చర్యలు పరిశీలించవచ్చు.సెక్షన్ 13(2) ప్రకారం నిరూపితమైన నేరానికి శిక్షకు సంబంధించిన నిబంధనలు వర్తిస్తాయి.అయితే కేవలం ఆస్తులు ఎక్కువగా ఉన్నాయనే కారణంతోనే అవినీతి నిరూపితమైనట్లు కాదు. వారసత్వం, కుటుంబ ఆదాయం, చట్టబద్ధమైన పెట్టుబడులు, రుణాలు వంటి అంశాలను కూడా విచారణలో పరిశీలించాలి.అక్రమాస్తులపై ఆధారాలతో ఫిర్యాదులు అందితే అవినీతి నిరోధక శాఖ విచారణ జరిపించాలనే డిమాండ్ ప్రజల్లో వ్యక్తమవుతోంది.

బల్దియాలో భవన నిర్మాణ అనుమతులపై ప్రత్యేక ఆడిట్ ఎప్పుడు?

మహానగర పరిధిలో వేల సంఖ్యలో భవన నిర్మాణ అనుమతులు జారీ అవుతున్న నేపథ్యంలో వాటిలో ఎన్ని నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయి? ఎన్ని భవనాల్లో అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించారు? ఎన్ని భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ అయ్యాయి? ఎన్ని నిర్మాణాలపై ఉల్లంఘనల ఫిర్యాదులు వచ్చాయి? ఎన్ని కేసుల్లో చర్యలు తీసుకున్నారు?మున్సిపల్ అనుమతులతో పాటు లేఅవుట్లకు సంబంధించిన అనుమతుల వ్యవహారంలోనూ పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భూమి వినియోగం, రహదారులు, పార్కులు, ఓపెన్ స్పేస్‌లు, అవసరమైన సాంకేతిక నిబంధనలను పాటించారా? నిబంధనలకు విరుద్ధమైన లేఅవుట్లకు అనుమతులు ఇచ్చారా? అనే అంశాలపై రికార్డుల ఆధారంగా విచారణ జరగాలి.భవన నిర్మాణ అనుమతుల జాబితా, లేఅవుట్ల అనుమతుల జాబితా, క్షేత్రస్థాయి నిర్మాణ పరిస్థితులు, వసూలు చేసిన ఫీజులు, ఉల్లంఘనలపై తీసుకున్న చర్యల వివరాలను సమగ్రంగా పరిశీలించాలి.

ప్రజల పన్నుల డబ్బు.. అధికారుల జవాబుదారీతనం ఎక్కడ?

మహానగర ప్రజలు చెల్లిస్తున్న ఆస్తిపన్నులు, ఇతర పన్నులు అభివృద్ధి పనులకు సక్రమంగా వినియోగించబడుతున్నాయా? రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి పనుల్లో నాణ్యత పాటిస్తున్నారా? కాంట్రాక్టు పనుల అంచనాలు, బిల్లులు, క్షేత్రస్థాయి పనుల మధ్య వ్యత్యాసాలు ఉన్నాయా? అనే అంశాలపైనా ప్రత్యేక ఆడిట్ అవసరం.కొంతమంది అధికారులు, సిబ్బంది లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నప్పుడు వాటిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సామాన్య ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడుతోంది? రాజకీయ పలుకుబడి ఉన్నవారి పనులు వేగంగా, సామాన్యుల పనులు ఆలస్యంగా ఎందుకు జరుగుతున్నాయనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

కమిషనర్ తక్షణమే దృష్టి సారించాల్సిన అంశాలు!

1. బల్దియాలో పనిచేస్తున్న అధికారుల వార్షిక ఆస్తుల ప్రకటనలు సమర్పించారా లేదా అనే వివరాలను పరిశీలించాలి.

2. ఉద్యోగంలో చేరినప్పుడు సమర్పించిన ఆస్తుల వివరాలను ప్రస్తుత ఆస్తులతో పోల్చాలి.

3. కుటుంబ సభ్యులు, ఇతరుల పేర్లతో ఉన్నట్లు అనుమానిస్తున్న ఆస్తులపై చట్టబద్ధమైన విచారణ జరిపించాలి.

4. ఆస్తుల కొనుగోలుకు సంబంధించిన నిధుల మూలాలు, బ్యాంకు లావాదేవీలను అవసరమైనప్పుడు పరిశీలించాలి.

5. రూల్ 9(8) ప్రకారం అవసరమైన అధికారుల నుంచి పూర్తి ఆస్తుల ప్రకటనలు కోరాలి.

6. భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ల అనుమతులపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలి.

7. అవినీతి ఫిర్యాదులు అందిన సందర్భాల్లో విజిలెన్స్, ఏసీబీకి ఆధారాలతో కూడిన నివేదికలు పంపాలి.

8. ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి గడువు విధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

ప్రజాసేవ చేయాల్సిన పదవులు.. వ్యక్తిగత ఆస్తులు పెంచుకోవడానికా?

ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు పొందుతూ ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై నిష్పక్షపాత విచారణ జరగాలి.ప్రజలను ప్రశ్నించే పరిస్థితికి తీసుకురావడం కాదు.. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పే విధంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలి. అధికారుల ఆస్తుల ప్రకటనలు కేవలం కార్యాలయ రికార్డులకే పరిమితం కాకుండా వాటిని పరిశీలించే వ్యవస్థ కూడా బలంగా ఉండాలి.

ఇప్పుడు బల్దియా కమిషనర్ ముందున్న ప్రశ్నలు ఇవే..

– గత సంవత్సరాల్లో అధికారులు సమర్పించిన వార్షిక ఆస్తుల ప్రకటనల వివరాలు ఏమిటి?

– జనవరి 15లోపు ఆస్తుల ప్రకటనలు సమర్పించని ఉద్యోగులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

– అధికారుల ఆస్తుల పెరుగుదలపై ఎప్పుడైనా ప్రత్యేక పరిశీలన జరిగిందా?

– ఆదాయానికి మించి ఆస్తులున్నాయనే ఫిర్యాదులు వస్తే విచారణకు ఆదేశిస్తారా?

– బినామీ పేర్లతో ఆస్తులు ఉన్నాయనే ఆరోపణలపై సంబంధిత శాఖలతో విచారణ జరిపిస్తారా?

– భవన నిర్మాణ, లేఅవుట్ అనుమతులపై సమగ్ర ఆడిట్ నిర్వహిస్తారా?

ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులదే. అధికార పదవి అనేది బాధ్యతకు ప్రతీక కావాలి తప్ప వ్యక్తిగత ప్రయోజనాలకు మార్గం కాకూడదు. బల్దియాలో పారదర్శక పాలన, జవాబుదారీతనం నెలకొల్పేందుకు ఉన్నతాధికారులు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని మహానగర ప్రజలు కోరుతున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM